జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 148 | హైదరాబాద్, మార్చి 21 సోమవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



# బ్రాండెడ్ పేరుతో కల్తీ దందా..!

## రైస్ మిల్లులే అడ్డాగా వ్యాపారం

తెలంగాణ ప్రాంతంలో అన్నం ప్రతిఒక్కరూ నిత్యం తినే ఆహారం. అన్నం తిననిదే రోజు గడవని పరిస్థితి. ఇదే వ్యాపారులకు వరంగా మారింది. జిల్లాలో బియ్యం విక్రయాలు సైతం కొన్ని కోట్ల రూపాయలు చేతులు మారుతుంది. వివిధ జిల్లాల నుంచి లభించే మంచి నాణ్యమైన బియ్యం పేరుతో ఇక్కడ సంచులను ముద్రించి పేరు మార్చి వివిధ బ్రాండ్ల రూపంలో వ్యాపారం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రతిరోజు కొన్ని వేల క్వింటాళ్ల బియ్యాన్ని ఇతర జిల్లాలకు తరలిస్తున్నారు. నిబంధనల ప్రకారం సూపర్ ఫైన్ బియ్యాన్ని కిలో రూ.30 మించి విక్రయించకూడదన్న నిబంధనలు ఉన్నా మార్కెట్‌లో బీపీటీ, హెచ్ఎంటీ, జై శ్రీరామ్, బియ్యంకు కిలోకు రూ.40 నుండి రూ.60 వరకు అమ్ముతున్నారు. పాత బియ్యానికి ఒక రేటు, కొత్త బియ్యానికి ఒక రేటు చొప్పున ప్రజల అవసరాన్ని బట్టి దుకాణ దారులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. తూకం విషయంలో 25 కిలోల సంచి అని చెబుతున్నా దాని బరువు అంత తూగుతుందో లేదో అన్న అనుమానాలు ఉన్నాయి. కొందరు దుకాణాదారులు రైస్ మిల్లర్లతో జతకూడి ప్రభుత్వం అందించే రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని తిరిగి రైస్ మిల్లు ద్వారా పాలిష్ చేసి వివిధ బ్రాండ్ల పేరుతో మార్కెట్‌లో అమ్మకాలు సాగిస్తున్నారు. ఇది వరకు బియ్యం విక్రయించాలంటే పౌర సరఫరాల శాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉండేది. గత మూడేళ్ల క్రితం బియ్యం అమ్మకాలపై పౌరసరఫరా ల శాఖ నియంత్రణను ప్రభుత్వం తొలగించింది. దీనితో అడ్డూ అదుపు లేకుండా పుట్టగొడుగుల్లా బియ్యం దుకాణాలు పుట్టుకొచ్చాయి. నాణ్యత లోపాన్ని పరీక్షించే శాఖ పక్కకు జరగడంతో వ్యాపారులు నాణ్యత లేని బియ్యాన్ని సైతం ఎక్కువ ధరకు అమ్ముతుండడంతో వినియోగదారులు మోసపోతు న్నారు.

**రైస్ మిల్లులే అడ్డాగా వ్యాపారం..**

జిల్లాలో రైస్ మిల్లులే అడ్డాలుగా బ్రాండెడ్ బియ్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నా జిల్లా యంత్రాంగం చర్యలకు వెనకాడుతుంది. బియ్యం వ్యాపారం ఇప్పుడు ఏ శాఖ పరిధిలోనిది

**(మిగతా 2లో..)**

## పెట్టుబడులే లక్ష్యంగా..

# కేటీఆర్ అమెరికా పర్యటన



అమెరికా: తెలంగాణ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకువచ్చే లక్ష్యంతో అమెరికాలో పర్యటిస్తున్న తెలంగాణ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కే. తారకరామారావు ఘనస్వాగతం లభించింది. హైదరాబాద్ నుంచి అమెరికాలోని లాస్ ఏంజిల్స్ నగరానికి చేరుకున్న మంత్రికి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు నాయకులు, కార్యకర్తలు, తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ఎన్నారైలు, అభిమానులు భారీగా తరలివచ్చి ఘనస్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టులో మంత్రి కేటీఆర్‌కు పూల బొకేలు అందించి స్వాగతం తెలిపారు. మంత్రి కేటీఆర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారుల బృందం అమెరికా పర్యటనకు వెళ్లారు. ప్రతినిధుల బృందం అమెరికాలోని లాస్ ఏంజిల్స్, శాన్ డియాగో, సానో హెజే, బోస్టన్, న్యూయార్క్ వంటి నగరాల్లో పర్యటించి అనేక కంపెనీల అధిపతులు, సీనియర్ ప్రతినిధి బృందాలతో సమావేశమవుతారు.మంత్రి కేటీఆర్ లాస్ ఏంజిల్స్ లో తనకు స్వాగతం పలికిన ఎన్నారైలతో తర్వాత కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, తెలంగాణ ప్రభుత్వ కార్యక్రమాల పైన ప్రత్యేకంగా మాట్లాడిన మంత్రి కేటీఆర్ మన ఊరు మన బడి కార్యక్రమానికి సంబంధించిన వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా ఇక్కడ ఉన్న ఎన్నారైలు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొనాలని మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. అమెరికా లో పనిచేస్తున్న తెలంగాణ ప్రాంతానికి చెందిన బిడ్డలు తెలంగాణ ప్రభుత్వం తరపున రాయబారులుగా వ్యవహరించాలని కోరారు.వారం రోజులకు పైగా కొనసాగనున్న ఈ పర్యటనలో ప్రపంచంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పలు ఐటి, ఎలక్ట్రానిక్స్ ఫుడ్ ప్రాసెసింగ్, లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగాల కంపెనీలతో సమావేశమవుతారు. గతంలో అమెరికాలో పర్యటించి పెద్దఎత్తున పెట్టుబడులను తెలంగాణకు తీసుకువచ్చిన కేటీఆర్.. ఈ పర్యటన ద్వారా మరిన్ని పెట్టుబడులను తెలంగాణకు తీసుకువచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. మంత్రి కేటీఆర్‌తో పాటు పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, పరిశ్రమలు ఐటీ శాఖకు చెందిన పలు విభాగాల డైరెక్టర్లు ఈ పర్యటనలో పాల్గొంటారు.




## నేడు బోధన్ బంద్‌కు బీజేపీ పిలుపు

బోధన్: సోమవారం బోధన్ బంద్‌కు బీజేపీ పిలుపునిచ్చింది. బంద్‌ను విజయవంతం చేయాలని ఆ పార్టీ శ్రేణులను కోరారు. బోధన్‌లో శివాజీ విగ్రహం ఏర్పాటు రెండు వర్గాల మధ్య వివాదానికి తావిచ్చింది. అర్ధరాత్రి విగ్రహాన్ని పెట్టడంతో ఇరు వర్గాలు ఘర్షణకు దిగారు. రాళ్లు రువ్వుకున్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు లాఠీచార్జిని, టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఇరు వర్గాలను అక్కడ నుంచి తరిమికొట్టారు. బోధన్‌లో పరిస్థితులు అదుపులోకి వచ్చేంత వరకు 144 సెక్షన్‌ను విధించారు. విగ్రహంతో పాటు బోధన్ అన్ని చోట్ల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అనుమతి లేకుండా విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వల్లనే ఈ వివాదం ఏర్పడిందని పోలీసులు ప్రకటించారు.

# రెండుగా చీలిన తెలంగాణ కాంగ్రెస్!



హైదరాబాద్: కలహాలు, విమర్శలు, ప్రతివిమర్శలు, సవాళ్లు, హెచ్చరికలు ఇవన్నీ కలిస్తే కాంగ్రెస్ పార్టీ. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ అంటేనే కలహాల పార్టీ అనే ముద్రపడిపోయింది. ఆ పార్టీలో సాధారణ కార్యకర్త కూడా అధినేతను కూడా విమర్శిస్తుంటారు. ఇదేం క్రమశిక్షణ అంటే మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామం ఎక్కువ అని ఆ పార్టీ నేతలు జవాబిస్తూ ఉంటారు. ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు నడుస్తోంది. టీపీసీసీ అధ్యక్ష పదవి నుంచి రేవంత్‌రెడ్డిని దింపాలని ఆ పార్టీలో కొందరు సీనియర్ నేతలు పట్టుబడుతున్నారు. ఈ వివాదం చిలికి చిలికి గాలివానలా మారి పార్టీ రెండుగా చీలే పరిస్థితి వచ్చింది. ఆదివారం ఉదయం 11 గంటలకు కాంగ్రెస్ సీనియర్లు సమావేశమయ్యారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంపై అసంతృప్తితో ఉన్న నేతలందరూ భేటీ అయ్యారు.సీనియర్ల భేటీపై పలువురు కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి హరీష్‌రావుతో కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ రహస్య సమావేశం తర్వాతే.. సీనియర్ల భేటీలు మొదలయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు పార్టీలో చిచ్చు పెడుతున్నారని మండిపడుతున్నారు. **(మిగతా 2లో..)**

# బీరేన్ సింగ్‌కే మళ్లీ మణిపూర్ సీఎం పగ్గాలు




ఇంఫాల్: మణిపూర్ తాత్కాలిక ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్‌కే రెండోసారి ముఖ్యమంత్రి పగ్గాలను అప్పగిస్తున్నట్టు బీజేపీ ప్రకటించింది. ఆదివారంనాడిక్కడ జరిగిన బీజేపీ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో రాష్ట్ర సీఎంగా బీరేన్ సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ వెనువెంటనే బీరేన్ సింగ్‌కు బీజేపీ కేంద్ర పరిశీలకులు నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు, బీజేపీ ఎమ్మెల్యేలు అభినందనలు తెలియజేశారు. అనంతరం మీడియాతో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, బీరేన్ సింగ్‌ను లెజిస్లేచర్ పార్టీ నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. ఈశాన్య రాష్ట్రల అభివృద్ధిపై ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నందున మణిపూర్‌లో సుస్థిర, బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పాటుతో రాష్ట్రాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని చెప్పారు. **(మిగతా 2లో..)**



## హిజాబ్ వివాదంపై తీర్పునిచ్చిన జడ్జీలకు వై కేటగిరి భద్రత

బెంగళూరు: హిజాబ్ వివాదంపై తీర్పునిచ్చిన హైకోర్టు ధర్మాసనం లోని జడ్జీలకు భద్రత పెంచాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయించింది. కర్ణాటకలోని స్కూళ్లు, కాలేజీల్లో ముస్లిం విద్యార్థినులను హిజాబ్ ధరించేందుకు అనుమతించాలంటూ దాఖలైన పిటిషన్‌ను ధర్మాసనం ఇటీవల కొట్టివేసింది. దీంతో జడ్జీలను చంపుతామంటూ పొరుగున ఉన్న తమిళనాడు నుంచి బెదరింపులు వచ్చాయి. ఈ నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుంది. హిజాబ్ అంశంలో తీర్పునిచ్చిన హైకోర్టు జడ్జీలకు వై కేటగిరి భద్రత కల్పిస్తామని ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఆదివారంనాడు మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. తీర్పుతో ఎవరైనా సంతోషంగా లేనట్లయితే పైకోర్టులకు వెళ్లవచ్చు. దేశంలోని చట్టాలను బెదరించాలని చూసే సంఘ వ్యతిరేక శక్తులను మాత్రం సహించేది లేదు. ఇప్పటికే జడ్జీలకు భద్రతను కట్టుదిట్టం చేశాం. వారికి వై కేటగిరి భద్రత కల్పించాలని ఆదేశించాం" **(మిగతా 2లో..)**

## యూరప్‌లోనే అతిపెద్ద ఉక్కు కర్మాగారాన్ని ధ్వంసం చేసిన రష్యా



కీవ్: ఉక్రెయిన్‌పై దాడి తీవ్రతను రష్యా రోజురోజుకు మరింత పెంచుతోంది. రష్యా బలగాల దాడిలో తాజాగా ఐరోపాలోనే అత్యంత పెద్దదైన ఉక్కు కర్మాగారం దారుణంగా దెబ్బతింది. ఉక్రెయిన్ పోర్టు సిటీ అయిన మరియుపోల్‌ను రష్యా సేనలు ముట్టడించాయి. అతి పెద్ద ఉక్కు ఫ్యాక్టరీ అయిన అజోవ్‌స్టాల్‌పై రష్యా సేనలు బాంబుల వర్షం కురిపించాయి. ఈ ఘటనలో ఫ్యాక్టరీ తీవ్రంగా దెబ్బతిన్నట్టు అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని ఉక్రెయిన్ చట్ట సభ్యురాలు లెసియా వసిలెంకో ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. యూరప్‌లోనే అతిపెద్ద మెటలర్జిక్ ప్లాంట్లలో ఒకటి ధ్వంసమైందని, ఉక్రేనియన్లకు ఇది అతిపెద్ద ఆర్థిక నష్టమని పేర్కొన్నారు. పర్యావరణం కూడా దారుణంగా దెబ్బతిందని లెసియా ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.దాడి కారణంగా పేలిపోతున్న ఫ్యాక్టరీ వీడియోను లెసియా పోస్టు చేశారు. ఈ ఘటనపై అజోవ్‌స్టాల్ డైరెక్టర్ జనరల్ ఎన్వెర్ టిస్కిష్‌విలి 'టెలిగ్రామ్' యాప్ ద్వారా స్పందించారు. త్వరలోనే నగరానికి చేరుకుని కర్మాగారాన్ని తిరిగి నిర్మిస్తామన్నారు. అయితే, ఎంతనష్టం వాటిల్లిందన్న వివరాలు వెల్లడించలేదు. రష్యా దురాక్రమణ ప్రారంభమైనప్పుడే పర్యావరణ నష్టం పెద్దగా జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నట్టు చెప్పారు. మెటిన్‌వెస్ట్ గ్రూపులో భాగమైన అజోవ్‌స్టాల్‌ను ఉక్రెయిన్ సంపన్నుడు రినాట్ అఖ్‌మెటోవ్ నియంత్రణలో ఉంది.

## లాలూ ఆర్జేడీలో శరద్ యాదవ్ ఎల్‌జేడీ విలీనం



పాట్నా: రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) పార్టీలో లోక్‌తాంత్రిక్ జనతా దళ్ (ఎల్‌జేడీ) పార్టీ విలీనమైంది. సీనియర్ సోషలిస్ట్ నేత, కేంద్ర మాజీ మంత్రి శరద్ యాదవ్ తన సొంత పార్టీ అయిన ఎల్‌జేడీని లాలూ ప్రసాద్ యాదవ్ సారథ్యంలోని ఆర్జేడీలో ఆదివారంనాడు విలీనం చేశారు. ఈ సందర్భంగా శరద్ యాదవ్ మాట్లాడుతూ, విపక్షాల ఐక్యతకు తొలి అడుగుగా తమ పార్టీని ఆర్జేడీలో విలీనం చేసినట్టు చెప్పారు. బీజేపీని ఓడిపించేందుకు దేశవ్యాప్తంగా ఉన్న విపక్షాలన్నీ ఏకతాటిపైకి రావాల్సిన తరుణం ఇదేనని అన్నారు. ప్రస్తుతం, యూనిఫికేషన్ అనేదే తమ ప్రాధాన్యతాక్రమమని, ఐక్య విపక్షానికి ఎవరు సారథ్యం వహించాలనేది తర్వాత ఆలోచిస్తామని ఆయన చెప్పారు. లాలూ, శరద్ యాదవ్‌లు 25 ఏళ్ల క్రితం ఎవరికి వారు విడిపోయారు. మళ్లీ ఇప్పుడు ఇరుపార్టీలు ఏకం కావడం విశేషం.శరద్ యాదవ్ తమకు తండ్రి వంటివారని, ప్రముఖ సోషలిస్ట్ నేత అని ఆర్జేడీ నేత, బీహార్ అసెంబ్లీ విపక్ష నాయకుడు తేజస్వి యాదవ్ అభివర్ణించారు. భారత రాజకీయాల్లో సోషలిస్ట్ నేతగా శరద్ యాదవ్ చెరగని ముద్ర వేసుకున్న విషయం ప్రతి ఒక్కరికీ తెలుసునని, ఆయన తమకు మార్గదర్శకులని కొనియాడారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని (Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

## రాయికల్ మున్సిపల్ వాటర్ ట్యాంకర్ బోల్తా



రాయికల్ , మార్చి 20(ప్రజా పాలన ప్రతినిధి): రాయికల్ పట్టణ కేంద్రంలోని జగిత్యాల ప్రధాన రహదారి కొ మురం భీమ్ విగ్రహం ఏరియా వద్ద ఆదివారం ఉదయం8 గంటలకు మున్సిపల్ వాటర్ ట్యాంకర్ హరిత హారంలో నాటిన మొక్కలకు నీళ్లు పోయడానికి వెళ్తున్న సమయంలో ట్యాంకర్ అదుపుతప్పి బోల్తా పడింది .డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడం తో పారిశుద్ధ్య సిబ్బంది సురక్షితంగా ప్రాణాలతో బయట పడ్డారు. స్థానికులు జెసిబి సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు.

## కొవిషీల్డ్ రెండు డోసుల మధ్య విరామాన్ని తగ్గించిన కేంద్రం

న్యూఢిల్లీ: కొవిషీల్డ్ టీకా రెండు డోసుల మధ్య విరామం తగ్గింది. ఇప్పటి వరకు ఈ టీకా తొలి డోసు-రెండో డోసుకు మధ్య 12-16 వారాల విరామం ఉండగా, ఇప్పుడు అది 8-16 వారాలకు తగ్గింది. ఈ మేరకు నేషనల్ టెక్నికల్ అడ్వైజరీ గ్రూప్ ఆన్ ఇమ్యునైజేషన్ (ఎన్‌టాగి) పేర్కొంది. కొవిషీల్డ్ రెండో టీకాను 8 వారాల తర్వాత ఇచ్చినప్పుడు, 12-16 వారాల తర్వాత ఇచ్చినప్పుడు శరీరంలో ఉత్పత్తి అయ్యే యాంటీబాడీల ప్రతిస్పందన దాదాపు సమానంగా ఉన్నట్టు ఇటీవలి అధ్యయనంలో తేలింది. ఈ నేపథ్యంలోనే ఎన్‌టాగి ఈ ప్రతిపాదన చేసింది. ప్రపంచంలోని పలు దేశాల్లో మళ్లీ కరోనా కేసులు వెలుగు చూస్తూ భయపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో రెండు డోసుల మధ్య వ్యవధి తగ్గించడం వల్ల మిగిలిన 6-7 కోట్ల మందికి వ్యాక్సినేషన్ సులభమవుతుందని భావిస్తున్నారు.

## బీరేన్ సింగ్‌కే మళ్లీ మణిపూర్ సీఎం పగ్గాలు

(మొదటి పేజీ తరువాయి)

కాగా ముఖ్యమంత్రిగా బీరేన్‌సింగ్ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకొంటున్నాయి.ఇటీవల జరిగిన మణిపూర్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 60 స్థానాలకు గాను 32 సీట్లలో బీజేపీ గెలుపు సాధించింది. నేషనల్ పీపుల్స్ పార్టీ 7 సీటు, జనతాదళ్ యునైటెడ్ 6 సీట్లు గెలుచుకోగా, 4 సీట్లతో కాంగ్రెస్ నాలుగో స్థానంలో నిలిచింది.

## హిజాబ్ వివాదంపై తీర్పునిచ్చిన జడ్జీలకు వై కేటగిరి భద్రత

(మొదటి పేజీ తరువాయి)

అని ముఖ్యమంత్రి బొమ్మై అన్నారు.జడ్జీలకు హెచ్చరికలపై లిబరల్స్‌గా, సెక్యులరిస్టులుగా చెప్పుకునే వారు ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని ఆయన నిలదీశారు. బెదరింపులకు పాల్పడిన నిందితులను కస్టడీలోకి తీసుకుని తదుపరి విచారణ కోసం కర్ణాటక తీసుకురావాలని రాష్ట్ర పోలీసులకు ఆదేశాలిచ్చామని చెప్పారు.కాగా, హిజాబ్ వివాదంపై తీర్పునిచ్చిన కర్ణాటక హైకోర్టు జడ్జీలను చంపుతామంటూ బెదిరించిన ఇద్దరు వ్యక్తులను తమిళనాడులో కస్టడీలోకి తీసుకున్నారు. హిజాబ్ ధరించడం ముస్లిం మతాచారం కాదంటూ కర్ణాటక హైకోర్టు చీఫ్ జస్టిస్ రీతు రాజ్ అవస్థి, జస్టిస్ కృష్ణ ఎస్.దీక్షిత్, జస్టిస్ ఖాజి జైబున్నెసా మొయిహిద్దీన్‌లతో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పునిచ్చింది.

## బ్రాండెడ్ పేరుతో కల్తీ దందా..!

(మొదటి పేజీ తరువాయి)

కాకపోవడంతో బియ్యం వ్యాపారులు ఆడిందే ఆట, పాడిందే పాటగా సాగుతోంది. హోలో గ్రామ్ కలిగి ఉన్నవారు మాత్రమే బియ్యాన్ని అమ్మకాలు చేపట్టాలి. కానీ రైస్ మిల్లర్లు ప్రతి ఒక్కరు కూడా ఒక కంపెనీ పేరుతో బియ్యాన్ని విక్రయిస్తున్నారు. కొంతమంది రేషన్ బియ్యాన్ని సన్నబియ్యంగా మార్చి విక్రయిస్తున్నారని కూడా ఆరోపణలున్నాయి. అక్రమంగా వివిధ బ్రాండ్ల పేరుతో బియ్యం అమ్మకాలు సాగిస్తున్నా వ్యాపారులపై గతంలో వలె ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి లైసెన్స్ ఉన్న వ్యాపారుల మాత్రమే అమ్మకాలు సాగించేలా అధికారులు చర్యలు తీసుకున్నపుడే ప్రజలు వ్యాపారుల మోసాల నుండి బయటపడతారు. మోసాలను గమనించిన కొందరు సామాన్యులు నేరుగా రైతువద్దే వడ్లను లేదా బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా వందకుపైగా బియ్యం దుకాణాలు ఉన్నాయి. వీటిలో అధిక శాతం దుకాణాల్లో బియ్యాన్ని కల్తీచేసి విక్రయాలు చేస్తున్నారు. అధికారులు తనిఖీలు నిర్వహించక పోవటంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎవరైనా బ్యాగ్ లోని బియ్యం కల్తీ అయిందని వ్యాపారులను ప్రశ్నిస్తే గొడవలకుసైతం దిగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైన అదికారులు స్పందించి బియ్యం దుకాణాలో విక్రయాలు చేస్తున్న బియ్యాన్ని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, వినియోగదారులు కల్తీ బియ్యం బారినపడకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## రెండుగా చీలిన తెలంగాణ కాంగ్రెస్!


(మొదటి పేజీ తరువాయి)

పార్టీకి నష్టం చేసేవారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తమ పార్టీ నాయకులతో టీఆర్ఎస్ నాయకులకు ఏం పని? అని ప్రశ్నిస్తున్నారు. వీహెచ్‌ను హరీష్‌రావు ఏందుకు కలిశారని నిలదీస్తున్నారు. కోకాపేటలో ఏం జరిగిందో తాము బయటపెట్టాలా అని ప్రశ్నిస్తున్నారు. పార్టీలో సమస్యలుంటే కొట్లాడాలి కానీ.. శత్రువు దగ్గర మొకరిల్లితే ఎలా అని నిలదీస్తున్నారు. హరీష్‌రావును కలిసిన తర్వాతే వీహెచ్ సమావేశం పెట్టారని మండిపడుతున్నారు. కొత్త పీసీసీ వచ్చాక ప్రజల్లో కాంగ్రెస్ పట్ల విశ్వాసం పెరిగిందని కొందరు నేతలు రేవంత్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తారు. కాంగ్రెస్‌కు ప్రజాదరణ చూసి టీఆర్ఎస్‌కు భయం పట్టుకుందని, సర్వేలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండడంతో టీఆర్ఎస్ చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మహడ్ చెరువు పోరాటం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో మార్చి 20 దళితుల తొలి విప్లవ పోరాటం..



మహడ్ సత్యాగ్రహం ఊరి చెరువు నుండి మంచి నీరు తాగడానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఆధ్వర్యంలో దళితులు చేసిన శాంతియుత విప్లవం ఇది ప్రస్తుతం మహారాష్ట్ర రాష్ట్రంలోని రాయగడ జిల్లా లో ఉన్న మహాడ్ ప్రాంతంలో 1927 మార్చి 20 తేదీన జరిగింది. దీనినే చవదర్ చెరువు సత్యాగ్రహం ఆనీ మహాడ్ ముక్తీసంగ్రామం అని పిలుస్తారు. ఈ సంఘటనని తలుచుకుంటూ ఈరోజు నీ భారతదేశంలో సమాజిక సాధి కారికత (సోషల్ ఎంప్లాయిమెంట్) దినోత్సవంగా జరుపుకుంటారు.



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారు నాయకత్వం 1927 మార్చి 20న జరిగినది. సైనిక ఉద్యోగుల నుంచి పెన్షన్ పుచ్చుకున్న మహార్ జాతికి చెందిన జనం మహాడ్ లో డాక్టర్ బీ.అర్. అంబేద్కర్ గారు మూదు సూత్రాలను సూచించారు.. అవి 1) చనిపోయిన జంతువుల మాంసాన్ని తినడం మానేయండి. 2) ఎంగిలి భోజనాన్ని స్వీకరించండి 3) పెద్ద .చిన్న .అన్న. వివాహాన్ని మనసులోంచి తీసేసి అధిపత్య వర్గాల జీవన విధానాన్ని స్వీకరించండి. 4) వ్యవసాయాన్ని కూడా వృత్తిగా చేపట్టండి అని సలహా ఇచ్చాడు. ఆ సందర్భంగా ఆయన దళితులు స్వీయ గౌరవాన్ని మేలుకొలిపే ఉపన్యసించాడు. ఈ ఉపన్యాసం అయినా కోరుకున్న ప్రభావాన్ని జనంలో కలిగించింది. మహాడ్ చెరువు విషయంలో లో ఆ సమయంలోనే మహాడ్ మున్సిపాలిటీ ఒక్క నిర్మాణం చేసింది. ఈ చెరువు సర్వజని కమైనదాని దీనిని అస్పృస్యులతో పాటు జనం యావనమాంది వాడుకోవచ్చు ని ఈ తీర్మానం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేపట్టిన పోరాటానికి మార్గన్ని సులభం తరం చేసినట్టయింది. రెండవ రోజు మర్చి 20వ తేదీన ఉదయం 9 గంటలకు సమావేశం మొదలయ్యింది. ముందుస్తుగా మహాడ్ మున్సిపాలిటీ చేసిన తీర్మానాన్ని ఆమోదించారు. ఈ తీర్మానాన్ని వెంటనే అమ్మలు చేయాలనే లక్ష్యంతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ముందు నడవగా ఐదు వేయి మంది దళిత సమాజం ఊరేగింపుగా. ఉత్సవంగా పాటలు పాడుతూ చవాదర్ చెరువు గట్టుకు చేరుకున్నారు. డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్. ఆ తరువాత దళిత సమాజం అంతా తరతరాలుగా తమ జాతికి దూరంగా ఉంచబడిన మంచి నీటిని దోసిట్లోకి తీసుకొని తృప్తిగా తాగి మను ధర్మాన్ని ధిక్కరించారు. ఒక పౌరుడిగా. మనిషిగా. మా హక్కుగా మేము తాగుతున్నం అని మంచి నీటిని తాగి తమ హక్కునీ ఋజువు చేశారు. నీళ్ళు తాగిన వారందరి మహల్లోను వింతైన ఉత్సహం. సంతోషం తండవించాయి. ఈ ఉత్సహంలో డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ గారు నాయకత్వంలో దెన్నయిన సాధించవచ్చనే నమ్మకానీ ఏర్పరుచుకున్నారు. కొద్దిగా నీటిని తాగి జనం జట్టు జట్టు గా విడిపోయి తిరిగి సభాస్తలికి చేరుకున్నారు. తరతరాలుగా తాము పవిత్రగా భావిస్తున్న మనుధర్మానికి ఈ సంఘటనతో పగుళ్లు ఏమి ఏర్పడ్డాయని భావించిన సనాతనులు దళితులను ఎదురుదెబ్బ తీయడానికి రహస్య మంతనాలు మొదలుపెట్టారు. మతం విపత్తులో పడిందని సర్వత్ర ప్రచారం నిర్వహించారు. తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్ళడానికి సిద్ధపడుతున్న దళితులపై ఆకస్మాత్తుగా సనాతన గుండాలు గుండెత్తీ వచ్చిన లాఠీల కురిపించారు. ఊరంతా తిరుగుతూ కనిపించిన ప్రతినిధులను కొట్టడం మొదలెట్టారు. ఈ వార్త డాక్టర్ అంబేద్కర్ కు చేరింది. స్పాహతప్పి పడిపోయిన జనాన్ని. దెబ్బల భాధని సహించలేక కొట్టుకుంటున్న ప్రతినిధిలని చూసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నెత్తురు ఉడుకెత్తింది. తమ నాయకుడి శిరసావహించి దళితులు సహనం ప్రదర్శించారు.దళితులు ఎవరు దెబ్బతీయాలని సంకల్పించుకుని. దాడి చేసి ఉంటే..... సనాతుల ప్రాణాలు ప్రాణాలను కాపాడడం ఎవ్వరి తరం కాకపోయేది.. దెబ్బలు తిన్న వారిని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వయంగా ఆస్పత్రితొ చేర్చాడు. ఈ సంఘటన జరిగాక సనాతన గుండాలపై కేసులు నమోదు చేయించాడు.డాక్టర్ బీ.అర్. అంబేద్కర్ మాట్లాడుతూ. నోరులేని పీడిత ప్రజలు. చెప్పకోదగిన ఏ అఘాయిత్యం జరగకుండా. అతి తక్కువ సమయంలో. సమాన హక్కులను పొందడం అన్నది ప్రపంచ చరిత్రలోనే ఎప్పుడు జరగని. అనుకొని. ఆశించని విప్లవం అని పేర్కొన్నారు. అయితే ఈ దళిత తొలి విప్లవ పోరాటానికి నాంది అయినా సంఘటన జరిగి నేటికి తొమ్మిది శతాబ్దాలు గడిచిపోయింది. భారతదేశానికి స్వతంత్రం వచ్చి డేయిబై ఐదు సంవత్సరాలు గడిచిన తరువాత కూడా కుల వివక్షత. అంటరానితనం వివిధ రూపాల్లో నేటికి కొనసాగుతుంది. కుల వివక్ష కొనసాగుతునే ఉంది. నీటి నిర్మూలన కోసం అనేక చట్టాలు వచ్చిన అంటరానితనాన్ని కానీ. కుల వివక్షను కానీ ఆరి కట్టలేక పోతున్నాయి. అంబేద్కర్ వారసులమని చెలామనీ అవుతున్న నాయకులు కానీ..... సంఘాలు కానీ వీటికి వ్యతిరేకంగా బలమైన సంఘటిత పోరాటం నిర్వహించలేకపోతున్నాయి. దళితుల పేరు చెప్పుకొని దళిత ప్రతినిధులుగా చట్టసభల్లో ఎన్నికయిన నాయకులు చట్టసభల్లో వీటిగురించి పల్లెత్తు మాటైన మాట్లాడకపోవటం విచారకరం. ఓటు దగ్గర సీటు దగ్గర కులాన్ని వాడుకొనే నాయకులు అంబేద్కర్ వారసులుగా కులవివక్ష. అంటరానితనానికి వ్యతిరేకంగా నిర్మించిన పోరాటాల్లో. తమ భాగ్య స్వామ్యం బేరీజువేసుకోవాలి. అంబేద్కర్ వారసులంగా "బోధించు "సమీకరించు" పోరాడు "అనే నినాదాలను ముందుకు తీసుకోవాల్సిన బాధ్యత. వీటికి వ్యతిరేకంగా పోరాడిల్సిన బాధ్యత మన అందరి మీదా ఉంది. అదే డాక్టర్ అంబేద్కర్ నాయకత్వాన సాగిన దళిత తొలి విప్లవ పోరాటం... ఇచ్చిన పిలుపు.... ప్రేరణ.,... ఉత్తేజం. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకుడు మీ. వాగ్మారే అభిషేక్ జై భీమ్

## యాదాద్రి లక్ష్మీనృసింహస్వామి ఆలయ ఉద్ఘాటనకు అంతా సిద్ధం..

యాదాద్రి: యాదాద్రి లక్ష్మీనృసింహస్వామి ఆలయ ఉద్ఘాటనకు అంతా సిద్ధమైంది. సోమవారం నుంచి వారం రోజుల పాటు బాలాలయంలో పంచకుండాత్మక యాగం కోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రధానాలయంలోని గర్భాలయ దర్శనాలకు వారం రోజుల గడువు మాత్రమే ఉండటంతో ఆలయ పునర్నిర్మాణ, విస్తరణ పనుల్లో అధికారులు వేగం పెంచారు. మహాకుంభ సంప్రోక్షణ యాగాన్ని ఈ నెల 21వ తేదీ నుంచి 28 వరకు పాంచరాత్రాగమన శాస్త్రపద్ధతిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని పునర్ నిర్మాణానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారు. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా యాదాద్రి ఆలయాన్ని తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ కోట్లాది రూపాయలతో ప్రధాన ఆలయ పునర్నిర్మాణ పనులు 2016లో చేపట్టారు. చిన్న జీయర్ స్వామితో కలిసి పలుమార్లు పర్యటించి యాదాద్రి ప్రధాన నిర్మాణ పనులను సీఎం కేసీఆర్ పరిశీలించారు. అప్పటి నుంచి దాదాపు 70 నెలలుగా లక్ష్మీ నరసింహస్వామి బాలాలయంలో కొలువుదీరారు. ప్రధాన ఆలయ పనులు పూర్తికావడంతో ఆలయ ఉద్ఘాటనకు ప్రభుత్వం ముహూర్తాన్ని ఖారారు చేసింది. ఈ నెల 28వ తేదీన మహా సంప్రోక్షణ నిర్వహిస్తున్నట్టు ఆలయ అధికారులు చెబుతున్నారు. బాలాలయంలో పంచకుండా ఆత్మత్యాగం సోమవారం నుంచి పాంచరాత్ర ఆగమ శాస్త్ర పద్ధతిలో జరగనున్నాయి. ఈనెల 21వ తేదీన ఉదయం విశ్వక్సేనుడి తొలిపూజ స్వస్తి పుణ్యావా వాచన మంత్రాలతో స్వయంభు పంచ నారసింహుడి ప్రధాన ఆలయ ఉద్ఘాటన మహాకుంభ సంప్రోక్షణకు శ్రీకారం చుట్టనున్నారు. బాలాలయంలో ఐదు విధాలుగా కుండాలను ఏర్పాటు చేశారు. తూర్పున చతురస్రాకారాంలో, పడమరలో వృత్తాకారంలో, ఉత్తరంలో త్రికోణం, దక్షిణంలో అర్ధచంద్రకారం, ఈశాన్యంలో పద్మాకారంలో హెూమగుండాల నిర్మాణాలు పూర్తయ్యాయి. హెూమగుండాలకు కలశాలను కూడా ఏర్పాటు చేశారు. వెదురుకర్రలతో యాగశాలను నిర్మించారు. ఈ కుండాలలోనే సోమవారం నుంచి 28వరకు రుత్వికులు, అర్చకులు మూలమంత్ర, మూర్తిమంత్రహెూమాలు నిర్వహిస్తారు. యాగానికి సంబంధించిన పూలు, ఫలాలు, 24 రకాల ద్రవ్యాలతో పాటు స్వచ్ఛమైన నెయ్యితో యాగం నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకుడు చెబుతున్నారు. ఆలయ ఉద్ఘాటన, మహాకుంభ సంప్రోక్షణ ఈనెల 28వ తేదీ మధ్యాహ్నం 12 .11 గంటలకు మిధున లగ్నం సుముహూర్తంలో మహాకుంభాభిషేకం, సాయంత్రం 6 గంటలకు శాంతి కళ్యాణంతో ముగియనున్నాయి. ఇందుకోసం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రధానాలయం సప్తగోపురాలకు మొత్తం 125 కలశాలలను బిగిస్తున్నారు. ఆలయ ప్రధాన ద్వారం పక్కన ఉన్న కల్యాణ మండపం, తూర్పు ద్వారానికి ముందు మండపాలకు కూడా స్కఫోల్డింగ్ ఏర్పాటు చేసి కలశాలను బిగించే పనులు కొనసాగుతున్నాయి. ప్రధానాలయంతోపాటు దర్శన క్యూకాంప్లెక్స్, పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. విష్ణుపుష్కరిణి చుట్టూ సుందరీకరణ చేశారు. దర్శన క్యూకాంప్లెక్స్ భవనానికి పద్మాలు అమర్చారు. లక్ష్మీ పుష్కరిణి, కల్యాణకట్ట పనులు పూర్తయి, భక్తులకు అందుబాటులోకి తెచ్చారు.

## "నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న ప్రభుత్వాలు: పిడిఎస్ యు




ఆసిఫాబాద్ జిల్లా, మార్చి 20 ,ప్రజాపాలన, ప్రతినిధి : నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడాలని, భగత్ సింగ్ స్పూర్తి తో అవినీతి పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జూపాక శ్రీనివాస్, మహేష్ లు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అబ్దుల్ కలాం పాఠశాలలో పిడిఎస్యు జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ 91 వ వర్ధంతి సభలు మార్చి 23 నుండి 30 వరకు దేశ వ్యాప్తంగా విద్యార్థి యువత నిర్వహించాలని కోరారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ లు అబద్దాలు చెప్పడం లో (మోసం చేయడంలో ) వీళ్లిద్దరు నంబర్ వన్ అన్నారు.కోట్ల ఉద్యోగాలకు వాగ్దానాలు చేసి చదువుకునోళ్లు పకోడీలు అమ్ముకుని, చెప్పిన గొప్ప ప్రధాని మోడీ అని, ఇంటికో ఉద్యోగం ఇస్తామన్నా రాష్ట్ర సీఎం కేసీఆర్ ఎనిమిది సం ల పాలనలో ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వని ఘనుడు అన్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలు కూడా భర్తీ చేయడం లేదని, అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు చెప్తుంటే, యువత మేల్కొని పోరాటాలు ఉధృతం చేయాలన్నారు. 1,91, వేయి ఉద్యోగాలు ఖాళీగా ఉంటే, 80 వేలు భర్తీ చేస్తానని అనడం సిగ్గుచేటు అన్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగల ను వెంటనే భర్తీ చేయాలని, ఉచిత కోచింగ్, హాస్టల్ వసతి, ప్రభుత్వమే కల్పించాలనిజాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, గిరిజన యూనివర్సిటీ ప్రారంభించాలని, పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దుర్వ శ్రీనివాస్,జగజంపుల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## బాలుర కబడ్డీ ఫైనల్లో దుమ్మురేపిన రంగారెడ్డి జట్టు



వికారాబాద్ బ్యూరో 20 మార్చి ప్రజాపాలన : గత శుక్రవారం నుండి ఆదివారం వరకు 33 జిల్లాల నుండి బాలబాలికలు కబడ్డీ క్రీడల్లో చురుకుగా పాల్గొన్నారు. ఆదివారం జరిగిన తుదిపోరులో బాలుర విభాగంలో రంగారెడ్డి జట్టు, బాలికల విభాగంలో జనగాం జట్టు సభ్యులు విజేతలుగా నిలిచాయి. బాలుర కబడ్డీ రసవత్తరంగా సాగింది. హెూరాహెూరీగా కొదమసింహాల్లా రెండు జట్లు పోరాడాయి. రంగారెడ్డి జట్టు నాయకుడు సదానంద్, భద్రాద్రి కొత్తగూడెం జట్టు నాయకుడు వర్మ తన జట్టు సభ్యులలో క్రీడా స్ఫూర్తిని నింపారు. గెలుపు కొరకు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకున్నారు. ప్రతీ పాయింటుకు చెమటలు కక్కాల్సి వచ్చింది. హెూరాహెూరీగా తలపడి చివరి క్షణంలో ఒక్క పాయింటుతో భద్రాద్రి కొత్తగూడెం విజయాన్ని అందుకోలేక పోయారు. ప్రేక్షకుల మనస్సులను రెండు జట్ల సభ్యులు చూరగొన్నారు. జాతీయ స్థాయిలో ఆడే బాలుర కబడ్డీ పోటీలలో ఎంపికకు నిర్వాహకులకు పరీక్షపెట్టారు. బాలికల తుదిపోరు కబడ్డీలో జనగామ వర్సెస్ నల్గొండ జట్లు పోటీ పడ్డాయి. జనగామ బాలికల జట్టు నాయకురాలు కల్పన, నల్గొండ బాలికల జట్టు నాయకురాలు శివజ్యోతి. బాలికల నల్గొండ జట్టు జనగామ జట్టుతో సరైన పోటీ ఇవ్వలేకపోయారు. జనగామ బాలికల జట్టు 50 పాయింట్లు, నల్గొండ బాలికల జట్టు 23 పాయింట్లు సాధించారు. 27 పాయింట్ల తేడాతో జనగామ విజయదుందుభి మోగించింది.

## నిరుద్యోగ విద్యార్థులకు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిశెల కార్తీక్**




ఆసిఫాబాద్ జిల్లా మార్చి19 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా లోని నిరుద్యోగ విద్యార్థులకు ప్రభుత్వం కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య(డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి గోడిశెల కార్తీక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్రంలో 80, 039, ఉద్యోగాల భర్తీకి సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటన నేపథ్యంలో నిరుద్యోగ యువతలో ఉద్యోగాల భర్తీపై వివిధ రకాల అనుమానాలు, భయాందోళనలు, ఉన్నాయన్నారు. కావున గిరిజన జిల్లాగా పేర్కొన్న కేబీ ఆసిఫాబాద్ జిల్లాలో దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఎక్కువమంది ఉన్నారని. వీరంతా విద్యాపరంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. ఉమ్మడి కుటుంబ నేపథ్యం కలిగిన సందర్భములో కుటుంబ ఆర్థిక వ్యవస్థ బలహీనంగా ఉన్నందున పట్టణాలలో ఉన్న కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకునే ఆర్థిక స్తోమత లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు, అధికారులు, చొరవ తీసుకుని మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో, నిరుద్యోగ యువతీ, యువకులకు, ప్రభుత్వం స్టడీ సెంటర్స్ ఏర్పాటు చేసి, గ్రూప్ 1, గ్రూప్ 2, టెట్, ఇతర ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ సెంటర్స్ కు ప్రభుత్వం నోటిఫికేషన్ పరీక్ష నిర్వహించే వరకూ నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత కోచింగ్, హాస్టల్, సౌకర్యం ఏర్పాటు చేసే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బోర్కుటే శ్యామ్ రావు, ఉపాధ్యక్షురాలు కోరేంగ మాలాశ్రీ, సతీష్, రాజకుమార్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## పట్లూరులో టిప్పు సుల్తాన్ సోషల్ సర్వీస్ ద్వారా చలివేంద్రం

### పట్లూరు సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్



వికారాబాద్ బ్యూరో 20 మార్చి ప్రజాపాలన : రానున్న వేసవికాల తాపాన్ని తీర్చేందుకు టిప్పు సుల్తాన్ సోషల్ సర్వీస్ వారు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారని పట్లూరు గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల తెరాస ఉపాధ్యక్షులు దేవరదేశి అశోక్ మాట్లాడుతూ ఒక్కపూట అన్నం లేకపోయిన మనిషి మనుగడ కొనసాగిస్తాడని, కానీ నీళ్ళు లేకపోతే తట్టుకోలేడని స్పష్టం చేశారు. మనుషుల దాహార్తిని తీర్చినట్లే పక్షులకు కూడా నీళ్ళు తిండి గింజలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ స్వప్న సురేష్, ఉప సర్పంచ్ మోహిజ్, జంషెడ్ పూర్ సర్పంచ్ న్యూరోద్దీన్, బీసీ నాయకులు సిరిపురం రవి, తెరాస నాయకులు షౌకత్, లాలు, ముషరాఫ్ పాల్గొని ప్రారంభించారు. పట్లూరు గ్రామంలో గత మూడు సంవత్సరాలనుండి చలి వేంద్రం ఏర్పాటు చేస్తున్నందుకు టిప్పు సుల్తాన్ సోసియల్ సర్వీస్ గ్రామ అధ్యక్షులు ముషరాఫ్ కు తెలంగాణ స్టేట్ అధ్యక్షులు మహమ్మమద్ ఫసికి అభినందనలు తెలిపారు.

## మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో బట్టి పాదయాత్ర రూట్ మ్యాప్ పై చర్చ



మధిర మార్చి 20 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలోజిల్లా అధ్యక్షులు శ్రీ పువ్వాల దుర్గాప్రసాద్ మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ టౌన్ అధ్యక్షుడు మిరియాల రమణ గుప్తా మరియుకార్యవర్గంతో మధిర శాసన సభ్యులు సీఎల్పీ నేత భట్టివిక్రమార్క చేపట్టిన పాదయాత్ర రూట్ మ్యాప్ ను రూపొందించేందజేకు సమావేశం అయ్యారు ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ అధ్యక్షుడు ధార బాలరాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ బిసి సెల్ మండల అధ్యక్షుడు సిలువేరు బుచ్చిరామ్ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు ఆదిములం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న పొంగులేటి



మధిర మార్చి 20 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడుఖమ్మం పార్లమెంట్ మాజీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ఆర్యవైశ్య టిఆర్ఎస్ నాయకులు డోకు పత్తి సత్యంబాబు షష్టిపూర్తి కార్యక్రమానికి హాజరై షష్టిపూర్తి జరుపుకుంటున్న దంపతులను ఆశీర్వదించారు. ముందుగా ఆత్కూర్ వద్ద ఉద్యమ నాయకులు బొమ్మెర రామ్మూర్తి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక రిక్రియేషన్ క్లబ్ లో శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి పౌరాణిక నాటక పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు అంతరించిపోతున్న కళలను బతికేస్తున్న మధిర ప్రాంత కళాకారులను అభినందించారు మొదటి బహుమతి వచ్చినవారికి పది వేల రూపాయల బహుమతిని అందజేశారు అనంతరం లక్ష్మీనారాయణ మామ దశదినకర్మ హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో వారి వెంట మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి టిఆర్ఎస్ ఉద్యమ నాయకులు బొమ్మెర రామ్మూర్తి ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి డాక్టర్ కోటా రాంబాబు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి చిధిరాల వెంకటేశ్వర్లు యెన్నం కోటేశ్వరరావు దేవిశెట్టి రంగా కటికల సీతారామరెడ్డి చెరుకూరు నాగార్జున్ మొండి తోక సుధాకర్ బొబ్బెల్లపాటి బాబురావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



మంచిర్యాల బ్యూరో, మార్చి 20, ప్రజాపాలన : పదవ తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బి. సి. ఇంటిగ్రేటెడ్ బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని వంటశాల, స్నానపు గదులు, మూత్రశాలలను పరిశీలించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని, వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థుల చదువుకు ఆటంకం లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని వసతి గృహ సంక్షేమాధికారి, సిబ్బందిని ఆదేశించారు. పదవ తరగతి పాఠ్యాంశాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వసతిగృహ అధికారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీరవనితకు ఘన నివాళులు అర్పించిన రావినూతల



బోనకల్ మార్చి 20 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, కామ్రేడ్ మల్లు స్వరాజ్యం చిత్రపటానికి రావినూతల ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా మండల ఉపాధ్యక్షురాలు గుగులోతు శారద మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో స్వయంగా పాల్గొని మొక్కవోని ధైర్యంతో నిజాం నవాబును గడగడలాడించిన వీర వనిత ఉక్కు మనిషి మహిళా సమస్యల పరిష్కారం కొరకు అనేక పోరాటాలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం చనిపోవడం ఉద్యమాలకు తీరనిలోటని వారి ఆశయ సాధన కోసం మహిళా లోకం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు ధరావతు సునీత, దరావతు అచ్చమ్మ, భానోత్ నాగమణి, దరావథతు. బుజ్జి, భానణోతు. పార్వతి, గుగులోతు దీవిలి, గుగులోతు. లక్ష్మి, భానోత్.సోమలి, భూక్య అలివేలు, ధరావతు దస్మా తదితరులు పాల్గొన్నారు.

# మార్చ్ 25న పార్స్ కడప నియోజకవర్గ రౌండ్ టేబుల్ సమావేశం

కడప మార్చి 20 (ప్రజాపాలన ప్రతినిధి) : బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా ముందుకు దూసుకుపోతున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కడప పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నామినేట్ అయిన బహుజన నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని మార్చి 25, శుక్రవారం ఉదయం 10 గంటలకు సృజనాస్ ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, శ్రీనివాస నగర్ 7/2890, ప్రొద్దుటూరులో నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి పార్స్ కేంద్ర కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS,vrs, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జి గూడూరి సీతా మహాలక్ష్మి, పార్స్ ఉపాధ్యక్షుడు పరమ శివన్, పార్స్ వైస్ ప్రెసిడెంట్ నమ్మి అప్పారావు హాజరుకానున్నట్లు, వివరాలకు , జాకట విజయ్ శేఖర్, పార్స్ కడప పార్లమెంట్ ప్రెసిడెంట్ , దరియా సుజన్ కుమార్, పార్స్ కడప పార్లమెంట్ ఉపాధ్యాయుల విభాగం అధ్యక్షులు, జాకట దినేష్ పార్స్ కడప పార్లమెంట్ న్యాయశాస్త్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు , షేక్ హుస్సేనయ్య పార్స్ పొద్దుటూరు నియోజకవర్గం అధ్యక్షులు, కొమ్ము రఘు రాముడు , పార్స్ జమ్మలమడుగు నియోజకవర్గ అధ్యక్షులు, జాకట దీపక్,పార్స్ జమ్మలమడుగు నియోజకవర్గ న్యాయశాఖ విద్యార్థి విభాగ అధ్యక్షులు లను సంప్రదించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్స్ ఇంచార్జ్ గూడూరి సీతామహాలక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు.

## పార్స్ పీలేరు నియోజకవర్గ కే.వి. పల్లె మండల అధ్యక్షులుగా యస్. రహంతుల్లా నియామకం



పీలేరు మార్చి, 20,ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) పీలేరు నియోజకవర్గము కే.వి. పల్లె మండల అధ్యక్షులుగా యస్. రహంతుల్లా నియమితులయ్యారు . ఈ మేరకు పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు బొప్పారబోయని చిన్న రెడ్డప్ప,యస్. రహంతుల్లాను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలా రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలా నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు. రహంతుల్లా నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## అంబరాన్నంటిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం"



ఆసిఫాబాద్ జిల్లా మార్చి 20 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985,86 వ సంవత్సరంలో 10 వ తరగతి చదివిన విద్యార్థులు 35 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళన వేడుకలు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఒడ్డేపల్లి గార్డెన్స్ లో అంబరానంటేలా సాగాయి. ఉదయం నుండి సాయంత్రం 5 గంటల వరకు వివిధ రకాల కార్యక్రమాలతో చిన్ననాటి జ్ఞాపకాలను నేమరు వేసేలా కార్యక్రమాలు ఉత్తేజాన్ని నింపాయి. దూర ప్రాంతాల నుండి వచ్చిన చిన్ననాటి స్నేహితులను ఒక్కసారిగా చూడాలనే ఆనందభాష్పాలతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించు కొని బాగోగులు తెలుసుకున్నారు. చిన్ననాటి సంఘటనను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువులు పద్మాకర్ రావు, బుచ్చయ్య, అటెండర్ వెంకన్న, మహమ్మద్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం లో భాగంగా తమ విద్యార్థులను మరోసారి కలుసుకునే అవకాశం లభించినందుకు సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండడమే గురువులకు దక్కిన గురుదక్షిణ అని తెలిపారు. విద్యను అభ్యసించి ప్రస్తుతం ఉన్నత స్థాయిలో ఉన్న ప్రతి ఒక్క విద్యార్థికి అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పిన్న వేణుగోపాల్, రాపర్తి రవీందర్, రావుల వెంకటేశ్వర్లు, అలీ బిన్ అమ్మద్, శ్రీనివాస్ గౌడ్, వినేష్, శరత్, ఉద్ధవ్, వారణాసి రామారావు, గుండ సంతోష్, శ్రీదేవి, శకుంతల, సత్య శ్రీ లత, విద్యార్థులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మల్లు స్వరాజ్యం జీవితం నేటి తరానికి మార్గదర్శకం కావాలి

### బెల్లంపల్లిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంతాప సభ



బెల్లంపల్లి మార్చి 20 ప్రజా పాలన ప్రతినిధి: కామ్రేడ్ మల్లు స్వరాజ్యం జీవితం నేటితరం వారికి ఆదర్శమ్ కావాలని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఆదివారం బెల్లంపల్లి లో వాటర్ ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం తన చిన్నతనం నుండి మరణించెంత వరకు ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చెయ్యడం జరిగిందనీ, తెలంగాణలో నైజాం ప్రభుత్వ,భూస్వాముల, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూ, ప్రజలను వెట్టి చాకిరీ నుండి, తెలంగాణ ప్రజల విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిందనీ అన్నారు. సార వ్యతిరేక ఉద్యమంలో పాల్గొని మహిళల బాధలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్ళిందనీ, రెండు సార్లు శాసనసభ్యురాలిగా గెలిచి ప్రజల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో గళమెత్తి ప్రజల బాధలకు పరిష్కారాలను చూపించిందనీ కొనియాడారు,80 సంవత్సరాలకు పైగా సిపిఎం, కమ్యూనిస్టు ఉద్యమంలో ఉంటూ అనేక ఆటుపోట్లను ఎదిరిస్తు తను కమ్యునిస్టు జీవితాన్ని గడిపి నేటితరనికి ఆదర్శంగా నిలిచిందనీ, అవినీతి,అక్రమాలకు పాల్పడుతూ సంపద కోసం అర్రులు చాస్తున్న నేటి పాలకులు, మల్లు స్వరాజ్యం ఎలా పని చేసిందో తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో, కష్ట జీవుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి కమ్యూనిస్టు పోరాడాలని, ఎర్రజెండా రాజ్యం సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకే రవి, ,గూమాస అశోక్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు గోడిసెల చంద్ర మొగిలి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దేవదాసు, ఉంద్రాల రవి , ఎస్ కె యాకుబ్, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్%ఉ%ఎప్లాయిస్ యూనియన్ (సిఐ టి యు) జిల్లా అధ్యక్షుడు. నాయకులు ఈర్ల రాజ మొగిలి, జంగీర్,లావణ్య, లత,గంగ,ఇంద్ర,నీల, రామక్క,రాదక్క,రేణుక,శారద,భాగ్య, వనజ,చంటి, వెంకటేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు హజరత్ సైదినా సాదత్ జలాలుద్దీన్ బాబా ఖాద్రి గంధోత్సవం...



ప్రజాపాలన20 మార్చి కొడంగల్: యాలాల్ మండల పరిధిలోని బండమీదిపల్లిలో వెలిసిన హజరత్ సైదినా సాదత్ జలాలుద్దీన్ బాబా ఖాద్రి గంధోత్సవం నిర్వహించనున్నట్లు దర్గా కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉర్సు ఉత్సవాల్లో భాగంగా సోమవారం దర్గాలో చిరాగ్, మంగళవారం ఫతేహా తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

## ప్రజా సమస్యలపై పోరాటం చేసిన ఉద్యమ నాయకురాలు మల్లు స్వరాజ్యం




బోనకల్, మార్చి 20 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సిపిఎం పార్టీ సీనియర్ నేత తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం (91) గత కొన్ని రోజులుగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ శనివారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని బోనకల్ స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకి చేతపట్టి మహిళలకు ప్రేరణగా నిలిచారని, రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని, తుపాకి తూట లాంటి మాటలతో మహిళలను చైతన్యపరచడం లో కీలక పాత్ర పోషించారని, సాయుధ పోరాట కాలంలో 300 మంది మహిళల ఆధ్వర్యంలో సాయుధ శిక్షణ పొందారని వారు కొనియాడారు. అఖిల భారత ప్రజాతంత్ర జాతీయ నాయకురాలిగా పనిచేస్తూ అనేక మహిళా సమస్యలపై పోరాటాలు నిర్వహించిన నాయకురాలు మల్లు స్వరాజ్యం అని అన్నారు. రేపటి తరాలకు మల్లు స్వరాజ్యం ఎంతో స్ఫూర్తిదాయకమని , అత్యంత ధైర్య సాహసాలు గల నాయకురాలని, అటువంటి నాయకురాలు మరణించటం సిపిఎం పార్టీ కి తీరనిలోటని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బోనకల్ మండల పార్టీ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, యుటిఎఫ్ మండల కార్యదర్శి గుగు లోతు రామకృష్ణ, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎస్కే ఖాదర్ బాబా (బుజ్జి), భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గుంటి శ్రీను, సిపిఎం పార్టీ బోనకల్ గ్రామ కార్యదర్శి తెల్లాకుల శ్రీనివాసరావు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు భూక్యా జాలు, బిళ్ళా విశ్వనాథం, చెన్నా లక్షా ద్రి, గిరిజన సంఘం మండల అధ్యక్షులు భూక్యా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అరుణ కిరణం మల్లు స్వరాజ్యంకు ఘన నివాళులు

### సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి




ఆసిఫాబాద్ జిల్లా మార్చి 20 (ప్రజాపాలన, ప్రతినిధి): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు అరుణ కిరణం మల్లు స్వరాజ్యం ఆకస్మిక మరణానికి చింతిస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గం దినకర్,గోడిసెల కార్తీక్ లు మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం తన ప్రసంగాలు, పాటలతో , మహిళలను ఆకర్షించి ప్రతి ఒక్క మహిళా ఉద్యమంలో పాల్గొనేలా చేశారని, రాష్ట్రంలో జరిగిన అనేక ప్రజా పోరాటాల లో తనదైన పాత్రను పోషించనున్నారు. దొరల అహంకారాన్ని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ తన పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచే వారని తెలిపారు. 1945–48, సం ల మధ్య తెలంగాణ సాయుధ పోరాటంలో స్వరాజ్యం క్రియాశీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. భవిష్యత్తులో ఆమె ఆశయాలకు అనుగుణంగా ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం తిరుపతి, టీకానంద్, శ్యామ్ రావు, మల్లేష్ లు,పాల్గొన్నారు.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, Rs 1,000/-
2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, Rs 1,000/-
3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ Rs 1,000/-
4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ Rs 2,000/-
5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి (తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీపాద రావు జ్ఞాపకార్థం) Rs 50,000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9110795033

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

## సంపాదకీయం


సోమవారం 21, మార్చి 2022


# చదవడమే మొదలు...

ఒకరోజు ఆన్ మోర్గాన్ తన బుక్‌షెల్ఫ్ చూసుకుంది. సుమారు ఇరవై ఏళ్ల గొప్ప కలెక్షన్ అది. కానీ ప్రధానంగా అన్నీ ఇంగ్లిష్, నార్త్ అమెరికన్ పుస్తకాలే. ఈ లండన్ నివాసికి ఏమాత్రమూ సంతృప్తి కలగలేదు. 'ఇరవై ఏళ్లుగా చదువుతున్నానే! కానీ ఒక విదేశీ భాషా పుస్తకాన్ని నేను దాదాపుగా ముట్టుకోనేలేదు' అనుకుంది. అప్పుడే ఒక నిర్ణయానికి వచ్చింది, ప్రపంచంలోని దేశాలన్నింటికీ సంబంధించి కనీసం ఒక్క పుస్తకమైనా చదవాలని. ఐక్యరాజ్య సమితి గుర్తింపున్న 193 దేశాల జాబితా చూసుకుని తన యజ్ఞం మొదలుపెట్టింది. దీన్ని యజ్ఞం అనడం ఎందుకంటే, వీటన్నింటినీ ఒక్క సంవత్సరంలోనే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం వల్ల!ఇందులో ఉన్న సవాళ్లు ఏమిటంటే అన్ని దేశాల పుస్తకాలు సంపాదించాలిబీ డబ్బు, శ్రమ. ఒక దేశానిది ఒకటే అనుకున్నప్పుడు ఏది ఎంపిక చేసుకోవాలనే సమస్య ఉండనే ఉంది. క్లాసిక్స్, జానపదాలు, సమకాలీన సాహిత్యం, నవలలు, కథాసంపుటాలు, ఆత్మకథలు, బెస్ట్ సెల్లర్స్... ఎలా వడపోయాలి? జపాకు ప్రాతినిధ్యం వహించగలిగే పుస్తకం ఏది? ఏది చదివితే కువైట్ సరిగ్గా అర్థమవుతుంది? ఉత్తర కొరియా నుంచి ఎలాంటిది తీసుకోవాలి? ఏది చదివితే తోగో పరిచయం అవుతుంది? ఖతార్‌కు చేరువ కాగలిగే పుస్తకం ఏది? వీటన్నింటినీ మదిలో ఉంచుకుని, స్నేహితులు, తెలిసినవాళ్లు, ఔత్సాహికుల సాయంతో పుస్తకాలు సేకరించడం మొదలుపెట్టింది. అసలైన సమస్య ఇంకోటుంది. రోజువారీ పనులు మన కోసం ఆగవు. మోర్గాన్ వృత్తిరీత్యా పాత్రికేయురాలు. ఏడాదిలో పూర్తి చేయాలన్న లక్ష్యం చేరాలంటే, అటూయిటుగా ఒక్కో పుస్తకం 200–300 పేజీలు ఉంటుందనుకుంటే, 1.85 రోజులో పుస్తకం చదివెయ్యాలి. చదవడంతోపాటు చిన్న సమీక్ష రాయాలనుకుంది. ఆ పుస్తకం ఎలాంటిదో చెబుతూ తన పఠనానుభవాల్ని కూడా జోడిస్తూ బ్లాగ్ రాసుకుంటూ పోయింది. భూటాన్, బెలారస్, మంగోలియా, బురుండి, మొజాంబిక్ లాంటి ఎన్నో దేశాల పుస్తకాలు ఆమె జాబితాలో ఉన్నాయి. ఇంతకీ భారత్ నుంచి ఏం తీసుకుంది? పదేళ్లు చదివినా భారతీయ వైవిధ్యభరిత సారస్వత వైభవపు ఉపరితలాన్ని కూడా చేరలేనని తనకు తెలుసంటుంది మోర్గాన్ . కానీ లెక్క కోసం ఎం.టి.వాసుదేవన్ నాయర్ మలయాళీ నవల 'కాలం' తీసుకుంది. అది ఆమెకు గొప్పగా నచ్చింది కూడా! తన పఠనానుభవాలన్నింటినీ కలిపి 2015లో 'ద వరల్డ్ బిట్వీన్ టు కవర్స్: రీడింగ్ ద గ్లోబ్' పుస్తకంగా ప్రచురించింది. గతేడాది చైనా మూలాలున్న అమెరికా రచయిత్రి యీయూన్ లీ కూడా ఇలాంటి పనే చేసింది. కాకపోతే ఆమె ప్రయోగం వేరు. కోవిడ్ మహమ్మారి మొదలైన కొత్తలో బయటికి వెళ్లలేని జీవితంతో విసుగెత్తి ఆన్‌లైన్ జీవితాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలనుకుంది. దానికిగానూ తనలాంటి వారందరినీ ఆహ్వానిస్తూ, లియో టాల్‌స్టాయ్ మహానవల 'యుద్ధము శాంతి'ని సామూహిక పఠనం చేద్దామని పిలుపునిచ్చింది. రోజూ ఒక అరగంటసేపు 12–15 పేజీలు చదవడం, చర్చించుకోవడం, మొత్తంగా 85 రోజుల్లో వెయ్యికి పైగా పేజీల నవల పూర్తయ్యింది. తన పఠనానుభవాలను 'టాల్‌స్టాయ్ టుగెదర్: 85 డేస్ ఆఫ్ వార్ అండ్ పీస్' పేరుతో పుస్తకంగా రాసింది లీ. ఇరాకు చెందిన ప్రొఫెసర్ అజర్ నఫీసీ అనుభవం దీనికి భిన్నమైనది. ఆమె 'రీడింగ్ లోలిటా ఇన్ తెహ్రాన్ ' పేరుతో 2003లో పుస్తకం ప్రచురించింది. ఛాందస ప్రభుత్వంలో తనలాంటి ఉదారవాది ఎదుర్కొన్న ఇబ్బందులను తెలియజెప్పడమే రచన లక్ష్యం అయినప్పటికీ పుస్తకాల ఊతంగా తన అనుభవాలను చెప్పడం ఇందులోని విశేషం. కొన్ని పాశ్చాత్య రచనలను గురించి తన విద్యార్థులతో చర్చించే నేపథ్యంలో ఈ రచన సాగుతుంది. ఇందులో చర్చకు వచ్చే కొన్ని పుస్తకాలు: మదామ్ బావరీ(ఫ్లాబే), ద గ్రేట్ గాట్స్‌బీ(ఫిట్జ్‌గెరాల్డ్), ద డైరీ ఆఫ్ ఆన్ ఫ్రాంక్, ద ట్రయల్ (కాఫ్కా), ద అడ్వెంచర్స్ ఆఫ్ హకల్‌బెరీ ఫిన్ (మార్క్ ట్వెయిన్ ). మానవ లైంగికతను ప్రధానంగా చేసుకొన్న నబకోవ్ నవల 'లోలిటా' కూడా ఇందులో ఉంది. దాన్నే పుస్తక శీర్షికగా ఎంచుకోవడానికి కారణం ఇరాన్ లాంటి దేశంలో ఉండే పరిమితులు, పరిధులు, ఆంక్షలను తెలియజెప్పడానికే! పుస్తకాన్ని రాయడం గొప్పనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. కానీ దాన్ని చదవడంలో కూడా గొప్పతనం తక్కువా? ఒక వెయ్యి పేజీల మహత్తర గ్రంథరాజాన్ని చదవడం తక్కువ ప్రయత్నంతో కూడినదా? పైగా దాన్ని చదవడం వల్ల కూడా రచయిత అనుభవాన్ని జీవించగలుగుతున్నప్పుడు, ఉత్త పాఠకులుగానే మిగిలిపోతే మాత్రమేం? పైగా రచయిత పడే శ్రమ కూడా తప్పుతుంది. కానీ మోర్గాన్ లాంటి కొందరు పాఠకులు, కేవలం వారి పఠనానుభవం కారణంగా రచయితగా మారగలిగారు. 'మంత్ర కవాటం తెరిస్తే మహాభారతం మన చరిత్రే' రాసినప్పుడు, పాత్రికేయుడు కల్లూరి భాస్కరం ప్రధాన వనరు–శీర్షిక సూచిస్తున్నట్టుగా మహాభారతమే! ఇందులోని పరిశోధనా పటిమను తక్కువ చేయడం కాదుగానీ ప్రాథమికంగా అది ఒక సీరియస్ పాఠకుడు మాత్రమే చేయగలిగే వ్యాఖ్యానం. అలాగే 'కన్యాశుల్కం పలుకుబడి'ని వివరిస్తూ మరో జర్నలిస్ట్ మందలపర్తి కిశోర్ గురజాడ పదకోశమే వెలువరించారు. సరిగ్గా చదవడానికి పూనుకోవాలేగానీ ప్రతి పుస్తకంతోనూ ప్రపంచాన్ని దర్శించవచ్చుబీ అలాగే ప్రతి పుస్తకంతోనూ ప్రపంచానికి పరిచయం కూడా కావొచ్చు. ఏ రచయితైనా పాఠకుడిగానే తన కెరియర్‌ను మొదలుపెడతాడని ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు కదా!

# యువత ఆకాంక్షలు నెరవేర్చిన పీవీ

కీలక సమయంలో పాములపర్తి వెంకట నరసింహారావు ప్రధాని అయ్యారు. సరియైన సమయంలో సరియైన వ్యక్తి సరియైన బాధ్యతలు స్వీకరించిన సమయం అది. భారత రాజకీయాలలో పివి స్థానం ఎంతో ప్రత్యేకమైంది. కల్లోల కాలంలో సరియైన దిశలో భారతదేశాన్ని నడిపించిన ఘనత నరసింహారావుదేనని అన్ని రాజకీయ పక్షాలూ ఈ రోజు ఏకగ్రీవంగా అంగీకరిస్తున్నాయి. స్వాతంత్ర్యానంతర భారతంలో పివి ప్రత్యేకతలు ఎన్నెన్నో!1991 జూన్‌లో పివి ప్రధాని అయ్యారు. ఆయన ప్రమాణ స్వీకార ఘట్టాన్ని దూరదర్శన్ ప్రత్యక్ష ప్రసారం చేసింది. కార్యక్రమ ఆహూతుల్లో అటల్ బిహారి వాజ్‌పేయి, లాల్‌కృష్ణ అద్వానీ, చంద్రశేఖర్, వంటి ప్రతిపక్ష ప్రముఖులు ఉన్నారు. నాడు ప్రమాణ స్వీకారం చేసిన మంత్రుల్లో మరాఠా నేత శరద్ పవార్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ గ్రంథ రచయిత ఆనాడు ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిశోధక విద్యార్థి. యూనివర్సిటీ హాస్టల్ టివి గదిలో చర్చోపచర్చల మధ్య దూరదర్శన్ కార్యక్రమాన్ని చూస్తున్నారు విద్యార్థులు. కార్యక్రమం ముగిసిన వెంటనే అందరూ వేసుకున్న అంచనా ఒక్కటే. అదేమిటంటే, '1992 జూలైలో రాష్ట్రపతిగా ఆర్.వెంకటరామన్ పదవీకాలం ముగిసిపోతుంది. అప్పుడు పివిని రాష్ట్రపతిని చేస్తారు. శరద్ పవార్ ప్రధానమంత్రి అవుతారు'. ఇదీ ఆనాటి సామూహిక వ్యాఖ్య, నిజమే. పరిస్థితులు అట్లాగే ఉన్నాయి. పివి ఏడుపదుల వయసులో ఉన్నారు. యాభై రెండు సంవత్సరాల శరద్ పవార్‌కు అప్పటికే రాజకీయ ఇంద్రజాలకుడనే గుర్తింపు ఉంది. సువిశాల మహారాష్ట్రకు నాటికే రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి! ప్రధాని పదవి కోసం పివితో చివరిదాకా పోటీపడి తృటిలో ఓడిన అభ్యర్థి. ఆనాటి ఎన్నికల్లో మహారాష్ట్ర నుండి గెలిచిన 38 మంది కాంగ్రెస్ సభ్యులతో పాటు అనూహ్యంగా మరెంతోమంది తోడ్పాటును తీసుకున్న చాకచక్యం పవార్ స్వంతం. వీలైతే వైరిపక్షాన్ని చీల్చగలడు కూడా. ఇన్ని అనుకూలతలున్న పవార్ భావి ప్రధాని కావడం ఖాయమని అంచనా వేయడంలో పొరపాటు ఉండదు. అయితే ఈ అంచనా పూర్తిగా తప్పని తేలిపోయింది. శరద్ పవార్ తనదైన దూకుడుతో వ్యవహరించకుండా పివి నిశ్శబ్ద వ్యూహాలు రచించారు. మంత్రిమండలిలోకి పవార్ ప్రత్యర్థి శంకర్‌రావు చవాన్‌ను తీసుకున్నారు. ఆయనకు అతిముఖ్యమైన హోంశాఖను అప్పగించారు. ఇట్లా కేంద్ర



రాజకీయాల్లో మహారాష్ట్ర అధికార కేంద్రాలు రెండు (చవాన్, పవార్) అయ్యాయి. ఒక సరియైన సందర్భంలో పవార్‌ను తిరిగి మహారాష్ట్ర (1993) రాజకీయాలకు పరిమితం చేశారు. ఈ యావత్ వ్యూహపర్వం నిశ్శబ్దంగా కొనసాగింది! పార్టీలో తనకు ప్రత్యర్థులుగా నిలిచినవారిని అధికారానికి దూరం చేయడంలో పివి ఈ నిశ్శబ్ద వ్యూహాన్నే అనుసరించారు. నిత్య రాజకీయ కసరత్తులతో తన అధికార పీఠాన్ని నిలబెట్టుకున్నారు పివి. అర్జున్‌సింగ్, ఫోతేదార్, ఎన్‌డి తివారి, చిదంబరం, రంగరాజన్ కుమార మంగళం, రాజేష్ పైలట్, మాధవరావు సింధియా ఇట్లా స్వపక్షంలోని ఎంతోమంది ఏదో ఒక సందర్భంలో ధిక్కార స్వరాన్ని వినిపించినా వాటిని మౌనంగానే తుత్తునియలు చేశారు పివి. 'గంగాతీరం స్వతంత్ర భారత రాజకీయాలను శాసిస్తుంది' – ఇది పివి ప్రధాని అయ్యేవరకు ఉన్న నానుడి. చరిత్రను తరచి చూసినపుడు ఇది నిజమని అర్థమవుతుంది. ప్రథమ ప్రధాని పండిట్ నెహ్రూ తొలి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ ఇద్దరూ గంగాతీరంలో జన్మించిన వారే. పండిట్ నెహ్రూ స్వస్థలం అలహాబాద్ అయితే రాజేన్‌బాబు పాట్నా నగరానికి చెందినవారు. రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిది కూడా అలహాబాద్ నగరమే. ఇది గంగాతీరంలోనిదే. మూడవ ప్రధాని ఇందిరా గాంధీ తండ్రితాతలు అలహాబాదీయులు. మొరార్జీ మాత్రం గుజరాత్ రాష్ట్రంలో జన్మించినవారు. ఆయన తరువాత ప్రధాని అయిన చరణ్‌సింగ్ పశ్చిమ ఉత్తరప్రదేశ్ ప్రాంతీయులు. ఇంచుమించు ఇది కూడా గంగాతీరమే. రాజీవ్ గాంధీ కూడా గంగాతీర సమీపంలోనివారే. విశ్వనాథ్ ప్రతాప్ సింగ్, చంద్రశేఖర్‌లు అలహాబాద్‌లో చదువుకున్నారు. వారూ గంగాతీర నేతలే. ఇట్లా ఉత్తర భారతమే స్వాతంత్ర్యానంతర భారత రాజకీయాలను దాదాపు శాసించింది. ఎక్కువమంది ప్రధానులు అక్కడి వారు కావడం అందుకు దోహదం చేసింది. వాస్తవానికి ప్రాచీన, మధ్యయుగ భారత చరిత్రలోనూ ఉత్తరాది వారిదే అధికారం. సుదూర గతంలో ఏనాడో ప్రాచీన చోళులు, శాతవాహనులు పాటలీపుత్రం దాకా వెళ్లి పరిపాలన చేసినట్టు చెబుతారు. తిరిగి, పదిహేను వందల సంవత్సరాల తరువాత మరొక దక్షిణ భారతీయుడు ఢిల్లీలో అధికారంలోకి వచ్చాడు. నిజానికి పివి ప్రధాని అయిన తరువాత దేశంలోని సగటు ప్రజానీకం ఆయన పాలన నుండి అద్భుతాలు ఏవీ అంచనా వేయలేదు. ఇందుకు గట్టి కారణాలే ఉన్నాయి. యావద్భారతదేశం ఉత్సాహ రహితంగా ఎంతో స్తబ్దతతో ఉన్న కాలమది. చైతన్యం నిద్రించిన స్థితి అది. అంతకు ఒకటి రెండు మాసాల ముందే గొప్ప భవిష్యత్తు ఉన్న నాయకుడు రాజీవ్‌గాంధీ దారుణ హత్యకు లోనయ్యారు. 1990 చివరలో అయోధ్య వివాదం దేశంలో భారీస్థాయిలో ఉద్రిక్తతలకు దారితీసింది. హైదరాబాద్ వంటి నగరాల్లో రోజులకు రోజులే కర్ఫ్యూను విధించవలసిన పరిస్థితి వచ్చింది. భిన్న మతానుయాయుల నడుమ వైరివైఖరి బలపడింది. మండల్ కమిషన్ సిఫార్సుల అమలు ప్రకటనతో దేశంలోని కొన్ని సామాజిక వర్గాలు అసంతృప్తికి లోనైన కాలం అది. కొందరు యువకులు ఆవేశంతో తమ దేహాలను కాల్చుకున్న భయంకర దృశ్యాలు దేశ రాజధానిలో కనిపించాయి. ఇట్లా సామాజిక వర్గాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. వీటికి తోడు కేంద్రంలో రాజకీయ అస్థిరత. విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ సర్కారు 1990 నవంబర్ తొలివారంలో పతనమైంది. అటు తరువాత అనూహ్యంగా ప్రధాని అయిన చంద్రశేఖర్ కూడా ఆరునెలల లోపే రాజీనామాను సమర్పించారు. వీటికి తోడు 1991 జనవరిలో ప్రారంభమైన గల్ఫ్ యుద్ధం, విదేశీ రుణం చెల్లింపు సమస్య, బంగారాన్ని తాకట్టు పెట్టవలసిన దుస్థితి. ఈ సందిగ్ధ సందర్భంలో ప్రజానీకంలో నిర్లిప్తత గూడుకట్టుకోవడం ఎంతో సహజం. ఇన్ని సమస్యలతో పాటు కశ్మీర్, పంజాబ్, ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్రవాదం చెలరేగిపోవడం. మైనారిటీ సర్కారును నడిపే పివి వీటన్నింటినీ పరిష్కరించగలరా? దేశాన్ని వికాస పథంలో నడిపించగలరా? అసాధ్యమే అని చాలా మంది అంచనా. పివి ప్రధానమంత్రి పదవి చేపట్టిన 1991 నాటికి భారత సమాజం సంప్రదాయ ధోరణుల నుండి ఆధునికత వైపు పయనిస్తున్నది. ఆ సమయంలో జాతి యువతకు అవసరమైన నవ్యత సర్కారు ద్వారా అందగలగాలి. నూతన ప్రసార రంగ అవకాశాలు, కమ్యూనికేషన్ సాధనాలు, నాణ్యమైన వస్తువులు ఇవన్నీ కావాలి. అందుకోసం నిర్బంధాలు లేని వాణిజ్య విధానాలు కావాలి. పివి తన ఆర్థిక విధానాల ద్వారా యువత కోరుకునే ఈ పరిస్థితుల్ని కల్పించారు. విదేశీ వస్తు సామగ్రి అందుబాటులోకి వచ్చింది. క్రమేపీ భారత వస్తువుల నాణ్యత పెరిగింది. అవి మెల్లగా విశ్వవిపణిలో పోటీనీ తట్టుకునే స్థాయికి వచ్చాయి. నిర్బంధ విధానాలే ఉంటే ఇది సాధ్యమయ్యేదా? అనిపిస్తుంది. 'పేదరికాన్ని ప్రేమించకు' అన్న సందేశం పివి సర్కారు ఆర్థిక విధానాలలో సుస్పష్టంగా కనబడుతుంది. ఆనాటికి అది ఎంతో అవసరమైంది. దాదాపు వందకోట్ల జనాభా, కావలసినన్ని సహజవనరులు, అపారమైన సాంస్కృతిక వారసత్వం, దృఢతరమైన ప్రజాస్వామ్య వ్యవస్థ, ఇన్ని సుగుణాలతో కూడిన భారత్ ఇంకా పేదరికాన్ని ఎందుకు ఇష్టపడాలి? ఇది పోయేందుకు దేశప్రజల్లో వినూత్న ఆలోచనలు ఎదిగేందుకు ఆర్థిక విధానాలలో మార్పులే శరణ్యమని పివి గుర్తించారు. ఇది నిజమని గత పాతిక సంవత్సరాల అనుభవాలు చెబుతున్నాయి. మార్కెట్ విస్తరించింది. దీనితో ఉపాధి అవకాశాలు బాగా పెరిగాయి. ప్రైవేట్ రంగం విశ్వరూపాన్ని సంతరించుకున్నది. లక్షల మందికి ఉద్యోగాలు లభించాయి. కొనుగోలు శక్తి అంతకంతకూ ఎదిగింది. సరళీకృత విధానాలతో రుణ సౌకర్యాలు ఎదిగాయి. దిగువ మధ్య తరగతికి సైతం స్వంత ఇల్లు సాధ్యమైంది. స్వంత వాహనాలూ వచ్చాయి. అయితే నూతన ఆర్థిక విధానాల ద్వారా ఎంతోమంది జీవితాలు అంధకారమయమయ్యాయన్న విమర్శలూ ఉన్నాయి. ఏ విధానం అమలు చేసినపుడైనా ప్రయోజనం పొందిన వారితో పాటు ఇబ్బందులు ఎదుర్కొనే వర్గాలూ ఉంటాయి. ఇక్కడా అదే జరిగింది.

# పరిశోధనా? ఉపరితల శోధనా?

కార్యకారణాలేమైనా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఇన్నాళ్ళకు కళ్ళు తెరిచినట్టుంది. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో పాఠాలు చెప్పేందుకు ఆయా రంగాల నిపుణులను వినియోగించుకోవాలని నిర్ణయించడం మంచిదే. ఎంత అనుభవం, నైపుణ్యం ఉన్నా పీహెచ్‌డీ పట్టా కానీ, జాతీయ అర్హతా పరీక్ష (నెట్)లో కృతార్థులై కానీ ఉంటే తప్ప అధ్యాపకులుగా పనిచేయడానికి వీలు లేదన్న షరతుకు వెసులుబాటు లభించింది. సివిల్ సర్వీసులలో లాగా కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో ఫుల్‌టైమ్, పార్ట్‌టైమ్ ఆచార్య పదవుల్లోకి లేటరల్ ఎంట్రీ వచ్చినట్టయింది. ఈ కొత్త విధానంతో పాటు, కొంతకాలంగా ఉద్యోగానికీ పీహెచ్‌డీకీ ముడిపెట్టిన ప్రహసనంపై ఇప్పుడు చర్చ రేగింది. నిజానికి డాక్టోరల్ థీసిస్ (పీహెచ్‌డీ) అనేది నిర్ణీత అంశాన్ని లోతుగా తెలుసుకోవాలనే ఆసక్తితో, మనసు పెట్టి చేయాల్సిన పని. ఉద్యోగార్హత కోసం చేసే మొక్కుబడి వ్యవహారం కాదు. అలాగే, నాణ్యమైన బోధన చేయాలంటే పీహెచ్‌డీ చేసి తీరాలని అనుకోవడం బోడిగుండుకూ, మోకాలికీ ముడిపెట్టడమే! అద్భుతంగా పాఠం చెప్పగలిగినవాళ్ళందరూ పరిశోధకులై ఉంటారనుకున్నా, ఉత్తమ పరిశోధకులైనంత మాత్రాన అర్థమయ్యేలా పాఠం చెప్పే నేర్పు ఉంటుందనుకున్నా పొరపాటు. విధాన నిర్ణేతలు ఈ చిన్న తర్కం మర్చిపోయారు. పీహెచ్‌డీ చేయకున్నా, దాదాపు 40 గౌరవ డాక్టరేట్లొచ్చిన అబ్దుల్ కలామ్ ఎంత అద్భుత బోధకులో గుర్తు చేసుకోవాలి. అధ్యాపకులుగా ఎంపిక కావాలన్నా, ఇప్పటికే అధ్యాపక వృత్తిలో ఉన్నవారు ఆ పనిలోనే కొనసాగాలన్నా పీహెచ్‌డీ చేసి తీరాల్సిందే అని కొన్నేళ్ళ క్రితం పెట్టిన నిబంధన నిర్హేతుకమనేది అందుకే! ఒకప్పుడు ఉద్యోగానికి పీహెచ్‌డీ తప్పనిసరి కాదు. 2021 జూలై నుంచి యూనివర్సిటీ బోధనకు పీహెచ్‌డీ తప్పనిసరి చేసింది యూజీసీ. కరోనాతో తేదీని 2023 వరకు పొడిగించారు. కానీ, ఉన్నత విద్యాబోధనలో ఉండాలంటే పీహెచ్‌డీ సాధించాల్సిందేనని మెడ మీద కత్తి పెడితే ప్రయోజనం ఉంటుందా? ఒకప్పుడు డాక్టరేట్ అంటే అదో విశిష్ట సాధన. గౌరవ డాక్టరేట్లు, కష్టపడి పరిశోధన చేసి పీహెచ్‌డీ పట్టాతో పేరు ముందు వచ్చే డాక్టర్ అనే మూడక్షరాలు సమాజంలో విశేష గౌరవం. ఆ మోజు పెరిగేసరికి పేరు లేని విదేశీ సంస్థల మొదలు ప్రైవేట్ విద్యా లయాల దాకా అనేకుల గౌరవ డాక్టరేట్లు ఇవాళ అంగడి సరుకయ్యాయి. గౌరవ డాక్టరేట్లను పేరు ముందు ఇంటి పేరులా వాడరాదన్నది విస్మరించిన వేళ అసలు డాక్టరేట్‌కే గౌరవం లేకుండా పోయే ప్రమాదం వచ్చింది. 1920లలో మన దగ్గర కొన్ని డజన్ల మందే పీహెచ్‌డీ స్కాలర్లుండేవారు. ఇవాళ అమెరికాలో ఏటా 64 వేలకు పైగా డాక్టరేట్లు వస్తుంటే, 24 వేల మంది పీహెచ్‌డీ స్కాలర్లతో మనం ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉన్నాం. 2010తో పోలిస్తే 2017లో పీహెచ్‌డీలో చేరేవారి సంఖ్య రెట్టింపు దాటింది. 2000 నాటికి దేశంలో డాక్టరేట్ ప్రదానం చేసే సంస్థలు 326. కానీ, 2017 కల్లా వాటి సంఖ్య 912 అయిందంటే పీహెచ్‌డీ ఎంత వేలంవెర్రిగా మారిందో అర్థం చేసుకోవచ్చు. నిజానికి, నిరంతర అధ్యయనం, క్షేత్రస్థాయి పర్యటనలు, ప్రొఫెసర్ల మార్గదర్శనం, విశ్వవిద్యాలయాల్లో పరిశోధన పత్రాల సమర్పణ అంతా ఒక సీరియస్ జ్ఞానార్జన. కానీ, ఇవాళ పరిశోధకులకే కాదు... వారికి దిశా నిర్దేశ విధుల్లో ఉన్న చాలామందిలోనూ విషయ పరిజ్ఞానం హుళక్కి. ఇప్పటికే పలు విశ్వవిద్యాలయ శాఖలు పీహెచ్‌డీ స్కాలర్లను టోకున బయటకు పంపే కర్మాగారాలయ్యాయి. అనేకచోట్ల అజ్ఞాత రచయితల సహకారం, గ్రంథ చౌర్యం, నాసిరకం పరిశోధనాంశాలు, పత్రాలతో ప్రమాణాలు నానాటికీ తీసికట్టు అయ్యాయి. నాలుగు వాక్యాలు రాయలేనివాళ్ళు, నాలుగు మాటలు సదస్సులో మాట్లాడలేనివాళ్ళూ నేడు పీహెచ్‌డీ పట్టాదారుల్లో ఉంటున్నారన్నది నిష్ఠురమైన నిజం. ఉద్యోగానికీ, ఉద్యమంగా చేయాల్సిన పరిశోధనకూ లింకు పెట్టడం మన విధాన నిర్ణేతల ఘోర తప్పిదం. దానివల్లే పీహెచ్‌డీ ప్రవేశాలు 50 శాతం పెరిగాయి. ప్రమాణాలు పాతాళానికి చేరాయి. కనీసం మూడు నుంచి అయిదేళ్ళ కఠోర శ్రమతో తపించి చేయాల్సిన పరిశోధనపై తపన లేనివాళ్ళు కూడా ఉద్యోగం కోసం వట్టి ఉపరితల శోధకులవుతున్న దౌర్భాగ్యం. ఆర్ట్స్ మొదలు సైన్స్ దాకా అనేకచోట్ల ఇదే పరిస్థితి. ఏటా 60 లక్షల మంది గ్రాడ్యుయేట్లు, 15 లక్షల మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు వస్తున్న దేశంలో నిఖార్సయిన పరిశోధక విద్యార్థుల శాతం ప్రశ్నార్థకమే. విశ్లేషణాత్మక శోధన, వర్తమాన ప్రాసంగికత లోపించి, పునరుక్తులతో, సర్వే ఆధారిత సిద్ధాంతాలుగా తూతూ మంత్రపు ఉపరిశోధనలు పెరిగిపోయాయని తాజా నివేదికల మాట. వెరసి, జ్ఞానార్జనలో సరికొత్త అంశాలు వెలికి తీయాల్సిన పరిశోధన మౌలిక లక్ష్యం, లక్షణం నిర్వీర్యమైపోతున్నాయి. మౌలిక పరిశోధన మృగ్యమై, ఎంతసేపటికీ చూచిరాతలు, ఎత్తిపోతలతోనే వివిధ శాఖల్లో పీహెచ్‌డీ సిద్ధాంత గ్రంథాలు సిద్ధమవుతున్నట్టు ఆరోపణ. గ్రంథ చౌర్యాన్ని కనిపెట్టే సాఫ్ట్‌వేర్‌ను కొన్నేళ్ళ క్రితం ప్రవేశపెట్టారు. కానీ, ఆ ఒక్క పనితో పీహెచ్‌డీల నాణ్యత పెరుగుతుందా? చిత్తశుద్ధి లేని పీహెచ్‌డీతో నిర్ణీత విద్యాశాఖకు కలిగే ప్రయోజనం ఏమిటి? అలాంటి వారు బోధకులైతే విద్యా ర్థులకు వచ్చిపడే విజ్ఞానం ఏముంటుంది? ఇప్పటికైనా నిష్ప్రయోజనమైన ఈ డిగ్రీల తంతును వదిలించుకొని, నిఖార్సయిన పరిశోధనలను యూజీసీ, మానవ వనరుల అభివృద్ధిశాఖ ప్రోత్సహిస్తే మేలు. ప్రహసనప్రాయంగా మారిన 'నెట్' లాంటి వాటి పైనా పునఃసమీక్ష అవసరం. పీహెచ్‌డీ లేకున్నా, అనుభవజ్ఞులైన వారి సేవలు తీసుకోవాలన్న తాజా నిర్ణయం అందుకే స్వాగతనీయం.

## యువత స్వయంకృషితో ముందుకు సాగాలి

**ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖనాయక్**



జన్నారం రూరల్ , మార్చి 20, ప్రజాపాలన: జన్నారం మండల కేంద్రంలో తెరాసా యూత్ ప్రణయ్ నూతనంగా ఏర్పాటు చేసిన డిజె లైటింగ్ హౌజ్ షాపుని ఆదివారం ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖనాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత స్వయంకృషితో ముందుకు సాగాలని అమె అన్నారు. స్థానిక మండల పీల్డ్ అసిస్టెంట్లు నిరుద్యోగులకు నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన జీవనోపాధికి నియోజకవర్గ ఎమ్మెల్యే శాలువతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి మాదాడి సరోజనా, పోన్కల్ సర్పంచ్ జక్కు భూమేష్, టిఆర్ఎస్ మండల కార్యదర్శి గోట్ల రాజేష్, తిమ్మాపూర్ సర్పంచ్ జాడి గంగదర్, ముసిబుల్ అలీ, భరత్ కూమర్, పీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యంకు నివాళులు



ఇబ్రహీంపట్నం మార్చి 20 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం గారికి ఇబ్రహీంపట్నం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగాసిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.వెంకట్ రాములు మరియు సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గార్లు మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీర వనిత కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మరణించడం పార్టీకి తీవ్ర నష్టమని తెలిపారు ఒక భూస్వామ్య కుటుంబంలో జన్మించి నిజాం నవాబుకు వ్యతిరేకంగా గ్రామ స్వరాజ్య లను ఏర్పాటు చేసుకొని నిజాముకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నడిపించి పేద ప్రజలకు భూములు పంచిన చరిత్ర కామ్రేడ్ మల్లు స్వరాజ్యం కి ఉందని తెలిపారు ఆమె కుటుంబ సభ్యులు అంతా కమ్యూనిస్టు ఉద్యమంలో పని చేస్తూ ప్రజలకు బాసటగా నిలిచారని తెలిపారు భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఎందరో కమ్యూనిస్టు యోధులు మరణించారని అలాగే అప్పుడు నిజం మల్లు స్వరాజ్యం గారిని పట్టిస్తే పదివేల రూపాయలు ఇస్తామని గ్రామస్తులకు చెప్పడం జరిగింది కావున పార్టీ కార్యకర్తలు మల్లు స్వరాజ్యం ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా పార్టీ కమిటీ సభ్యులు రాంచందర్, జగన్, అంజయ్య, సీపీఎం పార్టీ మున్సిపల్ కన్వీనర్ %ఎష్ట్ర%. ఎల్లేశ గారు,పార్టీ నాయకులు,పురుషోత్తం, ముసిలయ్య,యాదగిరి, వీరేశం,షేప్పివునిషా,ఉదయ్,జంగయ్య, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## శిక్షణ సమయాన్ని కుదించాలి: భూక్యా రుప్లా నాయక్



మంచిర్యాల బ్యూరో, మార్చి20, ప్రజాపాలన:రాష్ట్రంలో వేసవి తీవ్రత 47 “నుండి 43” డిగ్రీలు నమోదు అవుతున్న నేపథ్యంలో ఆంగ్ల బోదనపై ఉపాధ్యాయుల శక్షణ సమయాన్ని కుదించాలని తెలంగాణ స్టేట్ ప్రైమరీ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (టి ఎస్ పి టి ఏ) మంచిర్యాల జిల్లా అధ్యక్షులు భూక్యా రుప్లా నాయక్ తెలిపారు.ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇంగ్లీష్ శిక్షణ మొదటి విడతగా జిల్లాలోని వివిధ మండల కేంద్రాలలో ఆంగ్ల మాధ్యమంలో పాఠశాల స్థాయిలో బోధించుటకు శిక్షణ కార్యక్రమాలు ఈ నెల 21 నుండి ఐదురోజుల పాటు విడతలవారీగా శిక్షణ ప్రారంభించుటకు ప్రభుత్వ ఆదేశాలు జారీ చేయడమైనది తెలిపారు. వాస్తవానికి ఈ శిక్షణ వేసవి సెలవుల్లో ఇస్తే సమంజసం గా ఉండేది కానీ రాష్ట్ర విద్యాశాఖ ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా షెడ్యూలు ప్రకటించారని అన్నారు. కోవిడ్ మహమ్మారి వల్ల ప్రస్తుతం విద్యా సంవత్సరం సుమారు రెండున్నర నెలలు ఆలస్యంగా ప్రారంభమైందని , ఫలితంగా పాఠశాలల్లో సిలబస్ పూర్తికాలేదని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా శిక్షణా కార్యక్రమాలు ప్రకటించారని అన్నారు. వేసవి సెలవుల్లో నిర్వహించుటకు అవకాశాలను పున పరిశీలన చేయాలని ఆయన కోరారు.వేసవి ఎండ తీవ్రతను పరిగణలోకి తీసుకోకుండా ఉదయం 9:30 నుండి సాయంత్రం 4:30 6 గంటల వరకు ఖరారు చేశారని ,ఇప్పటికే రాష్ట్రంలో వేసవి తీవ్రత 47 “నుండి 43” డిగ్రీలు నమోదు అవుతుందని గుర్తు చేశారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యంకి ఘన నివాళులు



ఇబ్రహీంపట్నం మార్చి 20 ప్రజాపాలన ప్రతినిధి :లిరంగారెడ్డి జిల్లా యాచారం మండలం కొత్తపల్లి గ్రామంలో మల్లు స్వరాజ్యం గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కావలి జగన్, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిలు కంబాలపల్లి కృష్ణ, కంబాలపల్లి జంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కార్యదర్శి పోలే శివ, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు విప్లవ్ కుమార్, డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు యాదగిరి, సైదులు, ప్రజా సంఘ నాయకులు యాదయ్య, నారాయణ యాదయ్య జంగయ్య, మల్లయ్య, లింగం, హరి, జంగయ్య, కిట్టు, గ్రామ ప్రజలు, విద్యార్థి యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు సూచనలు కనిపిస్తున్నాయి

## ఎన్నికలు ఎపుడచ్చినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

### మాజీ ఎమ్మెల్సీ,ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



మంచిర్యాల బ్యూరో, మార్చి20, , ప్రజాపాలన:రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా ఎన్నికల కు పోయె సూచనలు వినివిస్తున్నాయి. ఎన్నికలు ఎపుడచ్చినా ఎదుర్కొవడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఆదివారం ఆయన విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం మధ్యంతర ఎన్నికలకు వెళ్లే అవకాశాలు కనిపిస్తుండటంతో ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం చేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా పార్టీ సంస్థాగతంగా కమిటీలను నియమించినట్లు ఆయన వెల్లడించారు. మంచిర్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా తూముల నరేష్ , నస్పూర్ పట్టణ అధ్యక్షుడిగా బండారి సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గా భూపతి శ్రీనివాస్ ను నియమించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షునిగా వద్దే రాజమౌళి పేరును ప్రతిపాదిస్తూ అధిష్టానంకు పంపినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు పుదరి తిరుపతి, నస్పూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుర్మిళ వేణు,మాజీ టీపీసీసీ అధికార ప్రతినిధి చిట్ల సత్యనారాయణ, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత,యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పవన్,నాయకులు కొండ శేఖర్, శ్రీపతి మల్లేష్,పుదరి ప్రభాకర్, బొల్లం భీమయ్య,కిషన్,కురిమిల్ల మహేష్, రాజుకుమార్, రాజేష్, దుస్స తిరుపతి,పల్లవి,అర్కాల హేమలత,రామగిరి శైలజ, పుట్ట లావణ్య, పద్మ ,లలిత,విజయ,తదితరులు పాల్గొన్నారు.

## పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యంకి ఘన నివాళులు



ఇబ్రహీంపట్నం మార్చి తేది 20 ప్రజాపాలన ప్రతినిధి :సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మరణం సిపిఎం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ మున్సిపాలిటీ బాధ్యులు డి.కిషన్ అన్నారు. మల్లు స్వరాజ్యం మరణించిన నేపథ్యంలో సిపియం తుర్కయం జాల్ కార్యాలయం లో పార్టీ శ్రేణులు మల్లు స్వరాజ్యం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం మున్సిపల్ కమిటీ సభ్యులు ఐ. భాస్కర్, సీనియర్ నాయకులు బి. శంకరయ్య,బి. మాల్యాద్రి, కే.సత్యనారాయణ,కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు యం.స్టాలిన్, సంతోష్,పవన్, చంద్రకాంత్, రాజేష్ తదతరులు పాల్గొన్నారు.

## కళాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం: నాద యోగ ఫౌండేషన్




హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :కళలపై ఆసక్తి ఉండి పేదరికం, ఇతర కారణాల వల్ల ఆయా కళలలో రాణించలేక పోతున్న వారిని గుర్తించి ప్రోత్సహించడమే తమ ఫౌండేషన్ లక్ష్యమని నాద యోగ ఫౌండేషన్ అధ్యక్షులు నవీన్ చెట్టి అన్నారు. ఆదివారం అమీర్పేటలోని సారధి స్టూడియోస్ లో ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నాగ వర్ధిని, ప్రధాన కార్యదర్శి సునీల్ ఎలదండి, కార్యదర్శి రామకృష్ణ లు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 50 మంది కళాకారులు వేదికపై తమ ప్రతిభను కనబరిచారు. తెలుగు రాష్ట్రాల లోని గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తూ కళపై ఆసక్తి ఉండి మెలకువలు నేర్చుకునే స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కళాకారులను గుర్తించి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఇలా ఎంపిక చేసిన కళాకారులను సినీ పరిశ్రమకు సైతం పరిచయం చేస్తున్నట్లు తెలిపారు. వార్షికోత్సవ వేడుక సందర్భంగా పలువురు కళాకారులు కనబరచిన కళా నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. నాద యోగ సేవలను మరింత విస్తృతం చేసేందుకు అన్ని జిల్లా కేంద్రాలలో కార్యాలయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. కళాకారులను త్వరితగతిన గుర్తించేందుకు జిల్లా కేంద్రాలు ఎంతగానో తోడ్పాటును అందిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సినీ దర్శకులు బాబ్జి, కాశీ విశ్వనాథ్, వీరశంకర్, చంద్ర మహేష్, నిర్మాత రామ సత్యనారాయణ, మీర్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ బండారి మల్లేష్ కు నివాళులర్పించిన రేణికుంట్ల ప్రవీణ్



బెల్లంపల్లి పల్లి మార్చి 20 ప్రజా పాలన ప్రతినిధి: పార్టీలు వేరైనా, తెలంగాణ ఉద్యమం కోసం చివరిదాకా పోరాడి కేసులను సైతం ఎదుర్కొన్న భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బండారి మల్లేష్ కు తెలంగాణ ఉద్యమం జోహార్ లని మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్ అన్నారు. ఆదివారం బండారి మల్లేష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక కన్నాల బస్తిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి తన కార్యకర్తలతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబండారు మల్లేష్, సిపిఐ పార్టీలో ఉండి తెలంగాణ సాధన కోసం తెరాస కార్యకర్తలతో కలిసి రైలు రోకో, రాస్తారోకో, వంటా–వార్పు,వంటి అనేక కార్యక్రమాల్లో పాల్గొని ఉద్యమానికి ఊపిరి అందించారని ఆయన అన్నారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం ఒకటవ వార్డు మధు నన్నా నగర్ లో సంభోది శ్రీనివాస్ భార్య సుమ వర్ధంతి కార్యక్రమంలోనూ, అలాగే కాంట్రాక్టర్ బస్తీ లో టీబీజీకేఎస్ నాయకులు దాసరి బాబు రావు తల్లి పోచమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ వెంట, టిఆర్ఎస్ నాయకులు సూరం బానేష్, ఒద్ది సంజీవ్, మాదరి శ్రీధర్, టీబీజీకేఎస్ నాయకులు గజెల్లీ చంద్రశేఖర్, కానుగంటి కుమారస్వామి, సొకాల శ్రీనివాస్, పరీష రవీశ్వర్, రేగుల వెంకన్న, సిపిఐ నాయకులు చిప్ప నరసయ్య, సాగే గట్టయ్య, ఆడెపు రాజమౌళి, మహిళా నాయకురాలు డి ,సక్కుబాయి, సిపిఎం నాయకులు సంకే రవి, గోడిసెల చంద్రమౌళి, ఈర్ల రాజమౌళి, తెలుగుదేశం నాయకులు చింతల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయక్ తాళ్ల కృష్ణమోహన్, తదితర మాల మహానాడు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం



జగిత్యాల, మార్చి 20 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత అధ్యక్షతనలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యథితిగా సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరైన సమావేశంలో ముందుగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖతో మొదలై వివిధ శాఖలపై విస్తృత సమావేశం జరిగింది. జిల్లా రవాణ శాఖ అధికారి ప్రతి సారి హాజరు కాకపోవడంతో మెమో జారీ చేయాలని జడ్పీ సీఈవో కు ఆదేశాలు జారీచేశారు. కరోనతో మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని జడ్పీటీసీ గుండు సుధారాణి సభలో ప్రస్తావించగా మంత్రి కొప్పుల సమాధానం ఇస్తూ కుటుంబంలో పెద్దగాని మరణిస్తే దళితులైతే దళితబంధులో 10 లక్షలు మంజూరు చేస్తామని ఇతరులైతే 50 వేలు ప్రభుత్వ సాయం అందుతుందని మంత్రి తెలిపారు. మిషన్ భగీరథ ఏఈ నాల్గు మండలాలకు ఒకరే ఉండడంతో ఆఫీసు వర్క్ ఎక్కువ ఉండడంతో మండలాలు తీరగకపోవడంతో గ్రామాల్లో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని బీరుపూర్ ఎంపీపీ మసర్తి రమేష్ సభ దృష్టికి తీసుకురావడతో పరిష్కరిస్తామని మంత్రి అన్నారు. ఎమ్మెల్సీ ఎల్. రమణ మాట్లాడుతూ విద్యుత్ శాఖపై విస్తృత స్థాయిలో చర్చ జరుగగా రమణ కల్పించుకుని మాట్లాడుతూ తనకు ఉన్న అనుభవం ప్రకారం స్థానికంగా ఉన్న కరెంటు సమస్యలను ఆ పరిధిలో పరిష్కరించుకోవచ్చు అని సభలో తెలపడంతో జిల్లా అధికారి అవును అని అనడంలో సభ సైలెంట్ అయింది.విద్యపై అధికారులు దృష్టి పెట్టాలని పిల్లలు స్కూళ్లలో గైర్హాజరు కాకుండ చూడలని స్థానిక ప్రజా ప్రతినిధులకు సూచించారు. ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ మాట్లాడుతూ విద్య వైద్యం విద్యుత్ తదితర అంశాలపై అధికారులతో తీవ్ర స్థాయిలో చర్చించారు. అనంతరం వివిధ శాఖలపై విస్తృతమైన సమావేశం జరిగిన అనంతరం జిల్లా అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావలని అధికారులకు జడ్పీ చైర్ పర్సన్ వసంత సూచించారు. ఈ సమావేశంలో కలెక్టర్ రవి గుగులోత్ జడ్పీ సీఈవో వరదరాజన్ జడ్పీ వైస్ చైర్మన్ ఒద్దినేని హరిచరన్ రావు జిల్లా అధికారులు జడ్పీటిసి ఎంపీపీలు పాల్గొన్నారు.

## ఎమ్మెన్నార్ ఐపీఎల్ రెండో టోర్నమెంట్ 27న ప్రారంభం




ఇబ్రహీంపట్నం మార్చి 27 ప్రజా పాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన నిర్వహిస్తున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గ స్థాయి ఐపీఎల్ – 2 క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా ఈ రోజు కెప్టెన్ ల సమావేశంలో వారి సలహాలు సూచనలు స్వీకరించిన అనంతరం క్రికెట్ డ్రెస్ లాంచింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫౌండేషన్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి క్రికెట్ క్రీడాకారులు మధ్యన ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం జడ్పిటిసి భూపతి గళ్ళ మహిపాల్, పిసిసి కార్యదర్శి కొత్త కుర్మా శివకుమార్, ఆదిభట్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, ఎమ్మెన్నార్ యువసేన అధ్యక్షులు కమలాకర్ రెడ్డి, ఉదయ పాల్ రెడ్డి, మరియు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల క్రికెట్ టీం కెప్టెన్లు, ముఖ్య నాయకులు, ఎమ్మెన్నార్ యువసేన టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

### ప్రారంభించిన శాసన సభ్యులు దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి , మార్చి 20 , ప్రజా పాలన ప్రతినిధి: గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న బెల్లంపల్లి పట్టణంలో కొనసాగుతున్న జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణం లోని కాంట చౌరస్తా వద్ద వేసవి లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయగా ఆదివారం నాడు స్థానిక శాసన సభ్యులు దుర్గం చిన్నయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనహిత సేవా సమితి వారు ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయ మనీ, జనహిత సేవా సమితి సభ్యులని అభినందించారు. జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్, మాట్లాడుతూ జనహిత సేవా సమితి ప్రయాణం చలివేంద్రం తో ప్రారంభమై గత ఆరు సంవత్సరాలుగా దాతల సహకారంతో మినరల్ వాటర్ తో, ప్రజల దాహార్తిని తీర్చడం జరుగుతుందని, ఇందుకు సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఎంపీపీ ప్రణయ్ కుమార్, టిఆర్ఎస్ నాయకులు గడ్డం భీమగౌడ్,అభినవ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అభినవ సంతోష్,జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, గౌరవ సలహాదారులు మురుకూరి బాలజీ, సహాయ కార్యదర్శులు గొడిసెల శేఖర్, పంతంగి సంతోష్, పెద్ది వినయ్ కుమార్, కరిష్మా బేగం, కార్యవర్గ సభ్యులు సాంబారి నర్సయ్య, సింగతి తిరుమల్, బియ్యాల గణేష్, కట్ట కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సనత్ నగర్ కై మరో ముందడుగు: సనత్ నగర్ కార్పొరేటర్ లక్ష్మీ బాల్ రెడ్డి




హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :ఇంట గెలిచి రచ్చ గెలవమన్నారు పెద్దలు అలాగే ఇంటిని ముందు పరిశుభ్రంగా ఉంచుకుని తద్వారా పరిసరాల శుభ్రతకై ముందడుగు వేయాలని అన్నారు సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ లక్ష్మీ బాల్ రెడ్డి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఆదివారం వేస్ట్ మెటీరియల్ సేకరించే కార్యక్రమానికి జిహెచ్ఎంసి శ్రీకారం చుట్టిందని దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. మన ఇంట్లో ఉండే పనిరాని వస్తువులను ఇంకా ఎలాంటివి ఐన సరే మన చుట్టూ ఉండే పరిసరాల్లో వేయకుండా, రోడ్డు మీద పడేయకుండా ఉండాలని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నట్లు.. మన డివిజన్లో అన్ని ప్రాంతాల్లో జిహెచ్ఎంసి వెహికల్ ద్వారా సేకరిస్తున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. దీంతో మన ఇంట్లో పాటు బయట కూడా మరింత క్లీన్ సిటీగా మారుతుందని డివిజన్ టిఆర్ఎస్ ప్రెసిడెంట్ కొలను బాల్ రెడ్డి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రాజేష్ ముదిరాజ్, సురేందర్, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

# కళలకు పుట్టినిల్లు "మధిర"

## కళారంగ అభివృద్ధికి కృషి చేస్తా: జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు





మధిర మార్చి 20(ప్రజాపాలన ప్రతినిధి :మున్సిపాలిటీ పరిధిలో సీతారామాంజనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల కళాకారుల సాంఘిక పౌరాణిక జానపద నాటికముగింపు సందర్భం గా ఆదివారం నాడు ముఖ్యఅతిథి జడ్పీ చైర్మన్ ముగింపు సందర్భంగా ఆదివారం నాడు ముఖ్యఅతిథి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూపుతుం భకా శ్రీ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో కళారంగంలో మధిర ఖ్యాతిని దశదిశలా వ్యాప్తి చేస్తున్నందుకు ధన్యవాదాలు.రెండు రాష్ట్రాల స్థాయి సాంఘిక పౌరాణిక జానపదం పోటీల ముగింపు సభలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు.మధిర ప్రాంతమంటే కళారంగానికి పుట్టినిల్లని మధిర ప్రాంతం కళా కారులకు నిలయంగా ఉందని కళాకారుల సమాఖ్య అధ్యక్షులు పూతుంభక శ్రీ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో కళా రంగాన్ని రాష్ట్రంలోనే దశదిశలా వ్యాప్తి చేస్తున్నారని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రిక్రియేషన్ క్లబ్ ఆవరణంలో శ్రీ సీతారామాం జనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న రెండు రాష్ట్రాల స్థాయి పౌరాణిక ,జానపద సాంఘిక ,చారిత్రాత్మక ఏకపాత్ర పోటీల ముగింపు సభలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతరించిపోతున్న కళలను బ్రతికిస్తున్న కళాకారులం దరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు న్నానని వారి ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదేవిధంగా కళారంగానికి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకరిస్తుందని కళారంగ అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తానని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. ఈ నిర్వహణ చేసిన గడ్డ సుబ్బారావు కళాకారులు అభినందన ఇస్తూ కెసిఆర్ ప్రభుత్వం కళాకారులను అన్ని వర్గాల ప్రజలను సంక్షేమ ఫలాలు అందిస్తూ కళాకారులకు చేసే పనుల్లో నా వంతు నేను సహాయం చేస్తాను వారు తెలిపారు అనంతరం ఈ కార్యక్రమ నిర్వా హకులు సీతారామాంజనేయ కళాపరిషత్ కృష్ణ ప్రసాద్ సుబ్బారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండ్ను రాష్ట్రాల్లో కళాశాల నాటక పోటీలకు వచ్చి దిగ్విజయం చేసినందుకు అధికారులకు రాజకీయ ప్రముఖు లకు మేకప్ జడ్జి జడ్జెస్ కళాకారులకు దగ్గరకు సహాయ సహకారాలు అందించి నందుక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కళాపరిషత్ కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ జడ్జీలు విశ్వ శాస్త్రి చెన్నారావు తాటికొండ నరసింహారావు సీనియర్ కళాకారులు రోశయ్య చౌదరి గడ్డం శ్రీనివాస్ హరినాథ్ టీవీరెడ్డి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు గురువులు కె ఎల్ వి రావు రామారావు బాబుల శ్యామా రావు సుబ్బరాజు ఇద్ర కుమార్ సత్యనారాయణ రవీందర్ నథ్ బూసి రెడ్డి గాబ్రియల్ పుల్లయ్య లాయర్ రామ్ రాజ్ వెంకట్ నారాయణ రెడ్డి తాటికొండ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారుటిఆర్ఎస్ నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరరావు ఆత్మ కమిటీ చైర్మన్ కోటేశ్వరావు చావా వేణు టిఆర్ఎస్ నాయకులు సిపిఎం నాయకులు వార్డు కౌన్సిలర్ కట్టా గాంధీ చెరుకూరు నాగార్జున గడ్డం రమేష్ మీడియా మిత్రులు తెలుగుదేశం నాయకులు సిపిఐ బిజెపి కాంగ్రెస్ నాయకులు పాల్గొని నాటక పోటీలు తిలకించి మన మధిర లో కార్యక్రమం చేయుటంవల్ల కళాకారులు అభినందిస్తూ అన్ని పార్టీ నాయకులు అభినందించారు.

## జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ గా మాలె లక్ష్మణ్ గుప్తా ఏకగ్రీవంగా ఎంపిక





వికారాబాద్ బ్యూరో 20 మార్చి ప్రజాపాలన : ఒలింపిక్ క్రీడలలో అత్యంత ప్రాచుర్యం పొందిన సైక్లింగ్ పోటీలలో వికారాబాద్ జిల్లా నుండి పాల్గొనేటట్లు అవగాహన కల్పిస్తామని జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ మాలె లక్ష్మణ్ గుప్తా అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మల్ రెడ్డి చేతుల మీదుగా వికారాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ గా మాలె లక్ష్మణ్ గుప్తా నియామక పత్రాన్ని అందుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులకు పుష్పగుచ్చం అందజేసి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ మాలె లక్ష్మణ్ గుప్తా మాట్లాడుతూ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు అప్పగించిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో సైక్లింగ్ పోటీలలో పాల్గొనేందుకు అవగాహన కల్పిస్తానని పేర్కొన్నారు. సైక్లింగ్ పోటీలను 4 విభాగాలలో నిర్వహించనున్నామని వివరించారు. అండర్ 14, అండర్-16 జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో సైక్లింగ్ పోటీలు ఉంటాయని స్పష్టం చేశారు. సైక్లింగ్ పోటీలు నిర్వహించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అవగాహన కల్పించి పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. సైక్లింగ్ పోటీలను త్వరలో జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నామని సైక్లింగ్ పోటీదారులకు తీపి వార్తను చెప్పారు. సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ ఏర్పాటు అయినదని ఉద్ఘాటించారు. అంతకు ముందు వికారాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను ఎంపిక చేశారు. వికారాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ సభ్యులుగా కె. వెంకటేష్, ఎం ఆనంద్ కుమార్, వి.హరికృష్ణ, జయదేవ్, ఆర్.సంతోష్, నర్సింలు, ప్రతాప్ రెడ్డి లు కొనసాగుతారు. జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ సభ్యుల పదవీ కాలం 4 సంవత్సరాలు ఉంటుంది.

## వీర తెలంగాణ పోరాట ప్రతీక మల్లు స్వరాజ్యం



మంచిర్యాల టౌన్, మార్చి20, ప్రజాపాలన: వీర తెలంగాణ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం అందించిన స్ఫూర్తితో తెలంగాణ ప్రజలు తమ సమస్యల సాధన కోసం మడమ తిప్పని పోరాటం కొనసాగించాలని వివిధ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం రోజున మంచిర్యాల లో జరిగిన మల్లు స్వరాజ్యం సంస్మరణ సభ లో ఆయా ప్రజా సంఘాల నాయకులు పాల్గొని నివాళి అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ. 91 ఏళ్ల నిండు జీవితం గడిపిన మల్లు స్వరాజ్యం అందులో 80 ఏళ్లు తెలంగాణా ప్రజల ప్రయోజనాల రక్షణ కోసం నిలబడ్డారని వారు పేర్కొన్నారు. కార్మిక కర్షక హక్కుల కోసం చేసిన పోరాటంలో.. బ్రిటిష్ వారితోనూ, నిజాంరాజుతోనూ, నిరంకుశ దొరలతోనూ పోరాడిన చరిత్ర ఆమెదని వారు పేర్కొన్నారు. రాచరికపు విధానాలపై ప్రజల తరపున పోరాడిన సమ్మక్క-సారక్కల పోరాట వారసత్వాన్ని మల్లు స్వరాజ్యం కొనసాగించారని వారు పేర్కొన్నారు. నేడు సమాజాన్ని తప్పుదారి పట్టిస్తున్న మత రాజకీయాలను ప్రజలు ఐక్యంగా ఎలా ఎదుర్కోవాలో నేర్పిన పోరాట చరిత్ర వీర తెలంగాణ పోరాటానిదని.ఆ పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన మల్లు స్వరాజ్యం జీవిత చరిత్రను భావితరాలకు అందించాలని కోరారు. దొరల కుటుంబంలో పుట్టినా. స్వయంగా భూస్వామ్య విధానాలను ఎదిరించి ప్రజల పక్షం వహించిన త్యాగచరిత ఆమెదని వారు తెలిపారు. మల్లు స్వరాజ్యం అందించిన పోరాట స్ఫూర్తిని వృథా పోనీయమని, ఆమె వారసత్వాన్ని కొనసాగిస్తామని ఆయా సంఘాల నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఉద్యోగ సంఘాల సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ రంగు రాజేశం ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్,సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు గోమాస ప్రకాష్, అజిజ్, గోపి, బుచ్చన్న,మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసార్ల రాజలింగు, మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షునిగా శివకుమార్ ఎంపిక

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 20 మార్చి ప్రజాపాలన : టిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో వికారాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులుగా గోధంగూడ గ్రామానికి చెందిన శివకుమార్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన శివ కుమార్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వికారాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్, మండల పార్టీ అధ్యక్షులు కమాల్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మండల పార్టీ సీనియర్ నాయకులకు మండల పార్టీ పదాధికారులకు పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులకు మండల పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి నా శాయశక్తులా కృషి చేస్తానని గోధంగూడ పిఏసిఎస్ డైరెక్టర్ ఎం.శివకుమార్ తెలిపారు.

## గంగపుత్రులు గర్వించే స్థాయికి ఎదగాలి

### తోకల రాజేశం కు ఘనంగా సన్మానం చేసిన గంగపుత్రులు



మంచిర్యాల బ్యూరో, మార్చి 20, ప్రజాపాలన: గంగపుత్రులు గర్వించే స్థాయిక తోకల రాజేశం ఎదగాలని గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు నెన్నెల నర్సయ్య అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలోని జడ్పీ పాఠశాల యందు పుస్తక ఆవిష్కరణ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల గ్రామమైన ఆవుడం లో నిరుపేద కుటుంబంలో జన్మించిన తోకల రాజేశం తన కృషి పట్టుదలతో ఉపాధ్యాయ వృత్తి ని ఎంచుకొని విద్యార్థులను తీర్చిదిద్దుతూ తన సాహిత్యం ద్వారా సమాజంలో ఉన్న అసమానతలను, రుగ్మతలను ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేస్తతునడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు నెన్నెల నర్సయ్య, పట్టణ అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ , పట్టణ యువజన అధ్యక్షులు మంచర్ల సదానందం. సీనియర్ నాయకులు తోకల మహేష్ , నాయకులు గుమ్ముల చక్రధర్ గుమ్మల కృష్ణంరాజు , మామిడాల ప్రకాష్ బద్ది శ్రీనివాస్ ,గుమ్ముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుతున్న తిరుమలాయపాలెం పోలీస్ రక్షకభటులు అనేదానికి అర్థం ఇది చాలు



పాలేరు మార్చి 20 ప్రజాపాలన ప్రతినిధి :ప్రస్తుత సమాజంలో మానవత్వం కనుమరుగవుతున్న నేపథ్యంలో పోలీసులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.. పోలీసులు ప్రజల రక్షణకే కాదు కష్టసమయాల్లోనూ తోడుగా నిలుస్తున్నారు.. పోలీసుల్లో కర్కశత్వమే కాదు కారుణ్యం కూడా ఉంటుందని నిరూపించారు తిరుమలాయపాలెం పోలీసులు..అర్థం ఇది చాలుతిరుమలాయపాలెం మండలం పిండిప్రోల్ పెట్రోల్ బంకు సమీపంలో ఓ వ్యక్తి అచేతనంగా పడి వున్నాడు. వంటిపై ఎలాంటి దుస్తులు కూడా లేవు. అప్పుడే అటువైపు పెట్రోలింగ్ వెహికిల్ లో వెళ్తున్న పున్నయ్య, హరికృష్ణ, బాలరాజు అనే పోలీస్ కానిస్టేబుళ్లు గమనించారు. పోలీసులు ఆ వ్యక్తి పరిస్థితి చూసి చలించి పోయారు. వెంటనే అతనికి బట్టలు వేసి, మంచినీరు తాగించారు. తినడానికి పండ్లు ఇచ్చారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో అతన్ని పిండిప్రోల్ గ్రామంలోకి పంపించారు. ఇది చూసిన పరిసర ప్రాంతాల ప్రజలు శభాష్ పోలీస్ అంటూ ప్రసంశించారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపిన క్రీడకారులు



బీరుపూర్, మార్చి 20 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ కొల్వాయి గ్రామంలో కేసీఆర్ క్రికెట్ కప్ టోర్నమెంట్ లో భాగంగా ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ గ్రామంలో క్రికెట్ గ్రౌండ్ లో హాండ్ బోర్ వేయించారు. వెంటనే స్పందించి బోర్ మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు మండల క్రికెట్ క్రీడకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెరాస అధ్యక్షుడు నారపాక రమేష్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు నల్ల మహిపాల్ రెడ్డి సర్పంచ్ యేసుదాసు చిక్రం మారుతి గాజర్ల రాంచందర్ గౌడ్ కొండపల్లి అజిత్ రావు రామకిష్టు గంగాధర్ జక్కినపల్లి శ్రీనివాసరావు జక్కుల చంద్రయ్య చెట్ల శ్రీనివాస్ చెన్న సంతోష్ బేర అశోక్ మ్యాదరవేని మల్లేష్ ఎనగందుల చంద్రశేఖర్ ముక్క నవీన్ చెట్ల శేఖర్ క్రీడకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బాడీ ఫ్రీజర్ ఉంచిన ఎల్.ఎం.కొప్పుల సోషల్ సర్వీస్ చైర్ పర్సన్ స్నేహలత



వెల్గటూర్, మార్చి 20 (ప్రజాపాలన ప్రతినిధి) :ఎల్.ఎమ్.కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్పర్సన్ కొప్పుల స్నేహలత వెల్గటూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆదివారం బాడీ ఫ్రీజర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు లక్ష రూపాయల విలువ గల ఒక్కొక్క బాడీ టీచర్స్ అందజేస్తున్నట్లు ఆమె అన్నారు. ధర్మారం మండలం లోని నంది మేడారం వెల్గటూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ధర్మపురి ఆరోగ్య కేంద్రానికి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా ఆదివారం రోజు అందజేసినట్లు ఆమె పేర్కొన్నారు. గొల్లపల్లి బుగ్గారం పెగడపల్లి మండలాలకు సోమవారం రోజు అందజేస్తున్నట్లు తెలిపారు. మండల ప్రజల సౌకర్యం కోసం మండల నాయకులకు విజ్ఞప్తి మేరకు అందించినట్లు ఆమె పేర్కొన్నారు. మంత్రి ఈశ్వర్ మీ సేవ కోసమే ఆలోచిస్తారని ఎప్పుడు అందుబాటులో ఉంటారని ఆమె అన్నారు. మరిన్ని సేవలు చేయడానికి ఎప్పుడు మీ మధ్య లోనే ఉంటాము ఎప్పుడు మమ్మల్ని ఆదరించండి అని ఉన్నారు. అనంతరం వెల్గటూర్ పట్టణ తె.రా.స ఆధ్వర్యంలో చైర్పర్సన్ స్నేహలత ను శాలువాలతో బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి కునమల్ల మాల్ల లక్ష్మి లింగయ్య, జెడ్.పి.టి.సి బి.సుధారాణి రామస్వామి, కో ఆప్షన్ సభ్యులు ఎం.డి రియాజ్, మండల టి.ఆర్.ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు సింహాచలం జగన్, జూపాక కుమార్, ఎండపల్లి సహకార సంఘం అధ్యక్షులు గూడ రామ్ రెడ్డి, రంగు తిరుపతి గౌడ్, చల్లూరి రామచంద్ర గౌడ్, పత్తిపాక వెంకటేష్, గుండె జగదీష్, వెల్గటూర్, ధర్మారం మహిళ మండల శాఖ అధ్యక్షురాలు సింధుజారెడ్డి, కనక లక్ష్మి, ద్యావనపల్లి రాజయ్య, ఆర్గనైజర్ సెక్రటరీ కొప్పుల రవీందర్, ఎస్సి సెల్ అధ్యక్షులు కొప్పుల సురేష్,బందెల నరసయ్య, కుమ్మర పల్లె సర్పంచ్ కొప్పుల విద్యాసాగర్, ఉపారపు సతీష్, గుండాటి రాజేశ్వర్ రెడ్డి, సుంచు మల్లేశం, వైద్యాధికారి డాక్టర్ రమేష్, సి.హెచ్.వో జగన్నాథం, ఫార్మసిస్ట్ తిరుపతి, సీనియర్ నర్స్ జమున, సూపర్వైజర్ శ్రీనివాస్, ఏ.ఎన్.ఎం భాగ్యలక్ష్మి, శారద, నళిని, ఆశ వర్కర్లు, ఎల్ ఎం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీంపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## పాఠాలు

12 వ తరగతిలో హాల్ టికట్‌కోసం పాస్‌పోర్టు ఫోటోలు దిగాము. అదే సమయంలో రమాకాంత్ నేను కలిసి ఒక ఫోటో దిగాము. ఆవారి శంకర్, కటుకం లక్ష్మికాంతం, రమాకాంతం, ఉప్పుగండ్ల గంగాధర్, నేను క్లాస్‌మేట్లం కలిసి గ్రూపుఫోటో తీసుకున్నాము. టి. రాజిరెడ్డి, ఖాదీ రమేశ్ నేను కలిసి మరో ఫోటో దిగాము. ఈ ఫోటోలే ఆనాటి గుర్తులుగా మిగిలి పోయాయి. అంతకుముందు ఫోటోలు దిగి ఎరగము. మల్టీపర్పస్ 12వ తరగతి బోర్డు పరీక్షల్లో ఎలాగైనా పాస్ కావాలని విద్యార్థులు తెగ చదివే వాళ్లు. భీమనాతి ప్రభాకర్, మ్యానపురి రాజనర్సయ్య, సదానంద రెడ్డి స్టడీస్ కోసం కొన్ని నెలలు ఒక గది ప్రత్యేకంగా కిరాయికి తీసుకున్నారు. నేను, ఉప్పులంచ ఆరవెల్లి శంకర్, రామస్వామి, రమాకాంత్, తదితరులం చెట్ల కింద నీడల్లో, చెట్ల కొమ్మల్లో కూర్చుని చదువుకునే వాళ్లం. కొందరు కాపీ కొట్టయినా సరే 12వ తరగతి పాస్ కావాలని చూసేవాల్లు. నాపేపర్ చూసి కాపీ కొట్టడాన్ని నేను వ్యతిరేకించేవాన్ని. ఇందుకొక చిన్న కారణం ఉంది. నా హ్యాండ్‌రైటింగ్ బాగుండేదికాదు. నా పేపర్ చూసి రాసిన వాళ్లకు మార్కులు ఎక్కువ వచ్చి నాకుకొన్ని మార్కులు తక్కువ వచ్చిన తరువాత నేను కాపీ కొట్టడాన్ని వ్యతిరేకించాను. దాంతో కొందరు స్నేహితులు అలిగారు. 12వ తరగతి బోర్డు ఎగ్జామినేషన్‌లో పాస్ కాకపోతే ఆ తరువాత చదివే అవకాశం లేదు. ఉద్యోగం దొరకే అవకాశం లేదు. అందువల్ల చాలామంది ఎలాగైనా పాస్ కావాలని రకరకాల ప్రయత్నాలు చేసే వాళ్లు. మార్కులు ఎక్కువ వేయించుకోడానికి బోర్డు కార్యాలయానికి వెల్లి పైరవీ చేసి, డబ్బులిచ్చి ఎక్కువ మార్కులు వేయించుకొని ఆ మార్కుల ప్రకారం మెడిసిన్‌లో, ఇంజినీరింగ్‌లో సీట్లు సంపాదించేవాళ్లు. బాల్యమిత్రుడు ఆరవెల్లి ఉప్పులంచ శంకర్ జనరల్ మ్యాథ్స్‌లో చాలా వీక్. బోర్డు ఎగ్జామినేషన్‌లో నా పక్కనే పడ్డాడు. నా హాల్ టిక్కెట్ నెంబరు 7399. శంకర్ హాల్ టిక్కెట్ నెంబరు 7397. సెంట్రల్ హాల్‌లో మా సీట్లు. నకలు చిట్టీలు బయట నుండి అందే అవకాశం లేదు. జనరల్ మ్యాథ్స్ నాకు చూపించమని శంకర్ ఎంత బతిమాలినా చూపించలేదు. ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నా పత్రానికి 25 మార్కులు వుండేవి. అదైనా చూపించమని కోరాడు. నేను నిరాకరించాను. దాంతో బయటికి వెళ్ళిన తరువాత తంతానని బెదిరించాడు. పరీక్ష ఫెయిలయితే ఖచ్చితంగా తంతానని అన్నాడు. నేను ఫెయిలయి నా లైఫ్ పాడైతే నిన్ను కత్తితో పొడిచి నేను సెంట్రల్ జైలుకు పోతా అని బెదిరించాడు. అలా నేను కాపీ చేయనీయకపోవడంతో కొంతకాలం మాటలు మానేశాడు. కాలక్రమంలో సన్నిహిత మిత్రుల్లో ఒకడుగా కొనసాగాడు. మిత్రులందరినీ కలిపే ఒక కేంద్రంగా నిలిచాడు. నవ్వుతూ నవ్వించడం, అందరిని కలుపుకు పోవడం శంకర్ స్వభావంగా మలుపు తిరిగింది. మలి తెలంగాణ ఉద్యమ దశలో తెలంగాణ ఇంకా రాలేదేమని ఆవేదనతో చిదంబరం డిసెంబర్ 9న ప్రకటనకు ఒక రోజు ముందు గుండెపోటుతో చనిపోయారు. అమలిన శృంగార భావ కవిత్వంలో, సినిమాల్లో, నవలల్లో ప్రేమించే వారిని పిరికివాళుగా ప్రేమను వ్యక్తం చేయలేని వాళ్లుగా చిత్రించడం వల్ల ఆ ప్రభావం నాపై కూడా పడింది. ప్రత్యక్షంగా ప్రేమించే సాహసాన్ని ఆ సినిమాలు, నవలలు, కావ్యాలు ఇవ్వలేకపోయాయి. అవి సంకోచాన్ని, పిరికితనాన్ని అలవాటు చేశాయి తప్ప ధైర్యాన్ని, స్థయిర్యాన్ని ఇవ్వలేకపోయాయి. జానపద సినిమాల్లో హీరో సాహసవంతుడైతే, సాంఘిక సినిమాల్లో హీరో పిరికివాడుగా కనిపించే వాడు. చొరవగా ప్రేమించే వాళ్లను విలన్లుగా సినిమాల్లో చూపించడం వల్ల ప్రేమను వ్యక్తం చేసేవాళ్లు జగ్గయ్య లాగా నిరాకరించ బడతారని విలన్లుగా ప్రేయసి చేత భావించడబడతారని సంకోచం, న్యూనత కలిగేది. కొన్ని సినిమాల్లో హీరోయిన్ ప్రేమిస్తూ హీరో వెంట పడితే ఆ పాత్రలను వ్యాంపు పాత్రలుగా, వెకిలి పాత్రలుగా చూపించే వారు. ఇలా సాహిత్యం, కళలు ప్రేమించడం పట్ల ధైర్యం కలిగించే బదులు సంకోచాన్ని, భయాన్నిపెంచడానికే ఉపయోగపడ్డాయని అన్పించింది. మా ఇంటి ఉత్తరాన ఒక పాత చింతచెట్టు వుండేది. దాని ఆవల ఒక పెద్ద బంగ్లా వుండేది. అక్కడ అది వారికి ఇంటి వెనుక. అక్కడ ఆడపిల్లలు కనపడి మా ఇంట్లో, మా మామ ఇంట్లో కిరాయికున్న నా క్లాస్‌మేట్లు, సీనియర్లను చూసి కాస్త రెచ్చగొట్టే వాళ్లు. 'నా హృదయంలో నిదురించే చెలీ' అంటూ మా ఇంటి పందిరెక్కి వీళ పాటలు పాడే వాళ్లు. వాళ్లు చీపురుకట్టలు చూపించే వాళ్లు. అంతా తమాషాగా ఉండేది. నేను ఫలానా అమ్మాయిని చేసుకుంటానని ఒకరిద్దరు ప్రతిజ్ఞలు చేసే వాళ్లు. అందులో ఒకాయన మిలట్రీలో జాయిన్ అయ్యాడు. ప్రేమ విఫలమై మిలట్రీలో జాయిన్ అయ్యాడా అని జోకులు వేసుకునే వాళ్లం.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## దేవరుప్పుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 12 నుండి 14 వయసు పిల్లలకు టీకా





హైదరాబాద్ 20 మార్చి ప్రజాపాలన: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు 12 మరియు 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు దేవరుప్పుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో టీకాలు వేయడం జరిగింది. జనగాం జిల్లా దేవరుప్పల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ కిషోర్ తాల్క ప్రజాపాలన తో మాట్లాడుతూ...12 నుండి 14 సంవత్సరముల వయస్సు గల పిల్లలందరికీ టీకా మందు ఉచితంగా అన్ని ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రాల్లో వేయడం జరిగుతుందన్నారు. అనగా 01-01-2008 నుండి 15-03-2010 తేదీ ల మధ్య పుట్టిన వారికి ఈ టీకా మాత్రమే వేయాలని నిపుణులు సూచించారు. పిల్లలకు వాక్సినేషన్ వారి యొక్క తల్లి తండ్రి లేదా గురువు సమక్షంలో వేయవలెను అంతేకాకుండా వ్యాక్సిన్ వేసిన పిదప 30 నిమిషాల పాటు పర్యవేక్షణలో ఉంచవలెనని సూచించారు. తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు అధికారులు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు బాధ్యతగా అర్హులైన పిల్లలకు టీకాలు వేయించాలని వేడుకున్నారు.

## కోటమర్పల్లి గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణం



**జడ్పిటిసి పబ్బె మధుకర్**

వికారాబాద్ బ్యూరో 19 మార్చ్ ప్రజాపాలన : గ్రామ అభివృద్ధికి రవాణా వ్యవస్థ అత్యంత ఆవశ్యకమని మర్పల్లి మండల జడ్పిటిసి పబ్బె మధుకర్ అన్నారు. ఆదివారం మర్పల్లి మండల పరిధిలోని కోటమర్పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య ఆధ్వర్యంలో సిసి రోడ్ల నిర్మాణం పనులను మర్పల్లి మండల జెడ్ పిటిసి మధుకర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సహకారంతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 5 లక్షలు, డిఎంఎఫ్ టి 3 లక్షలు, జిల్లా పరిషత్ 10 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టారు. గ్రామంలోని ఏ ఏ వార్డులలో రోడ్ల నిర్మాణం అత్యంత ఆవశ్యకం ఉన్నదో గుర్తించి ఆ వార్డులలో నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ పనులనుఎంపిటిసి సుజాత వెంకట్ రెడ్డి , టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బి.రాచయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు రఘుపతి రెడ్డి, అనంత్ రెడ్డి, మాజీ విఆర్ ఓ కృష్ణయ్యలతో కలిసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జైహింద్ రెడ్డి, రవి, రాహుల్, టిఆర్ఎస్ గ్రామ కమిటి ప్రెసిడెంట్ తహసిన్, ఉపాధ్యక్షుడు రాజు,నర్సింహా, మండల రైతు బంధు మెంబర్ నర్సింహా రెడ్డి, నజీర్, జిలాని, బోయిని పాండు, శివలింగం, ప్రభు, సురేందర్ రెడ్డి, బి.యాదయ్య, పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు



వైరా ప్రజాపాలన ప్రతినిధి : తెలంగాణ సరిహద్దు అయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా నెమలి వేణుగోపాస్వామి ఆలయంలో శనివారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రాల మధ్య తమ్ముల నాగేశ్వరరావు కి స్వాగతం పలికారు. అనంతరం నెమలి లో పలువురు నాయకులు తో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడినారు.. ఈ కార్యక్రమం లో శ్రీరామనేని విజయ్ భాస్కర్,వల్లభి శ్రీనివాస్ రావు, పూర్ణ తదితరులు ఉన్నారు.

## కళాశాల అభివృద్ధికై పూర్వ విద్యార్థుల సమావేశం



మంచిర్యాల టౌన్,మార్చి20, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మాజీ ఏమ్ ఎల్ సి,ఎ ఐ సి సి సభ్యులు ప్రేమ్ సాగర్ రావు నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధ్భంగా ప్రేమ్ సాగర్ రావు మాట్లాడతూ యవ్వన దశలో ఉన్నప్పుడు మా విద్య అభ్యాసం పూర్తిగా మంచిర్యాల జిల్లా ఇంటర్, డిగ్రీ కళాశాలలో పూర్తి చేసుకున్నాము. ఇప్పుడు మా వంతుగా ఈ కళాశాలలో చదువుకొనే విద్యార్థులకు , మౌళిక సదుపాయాలు కల్పించేందుకు,నాణ్యమైన విద్యను అందించాలని,కళాశాల అభివృద్ధికి అవసరమైన నిధులు పూర్వ విద్యార్థులు గా అందించాలని అనిపించి,మిత్రుల సహాయంతో ఆదివారం రోజున ఈ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు, త్వరలోనే పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు,ప్రతి సభ్యుడు వేయి రూపాయలకు తగ్గకుండా విరాళాలు అందించాలని సూచించారు,ఈ సమావేశంలోనే చిట్ల సత్యనారాయణ ఒక్క లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఇలా సేకరించిన నిధులను కళాశాల ప్రిన్సిపాల్, అసోసియేషన్ మానిటరింగ్ కమిటీ పర్యవేక్షణలో ఖర్చు చేస్తామని అన్నారు. అనంతరం1975 విద్య సంవత్సరం బ్యాచ్ విద్యార్థులు కలసి ఈ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ను ఏర్పాటు చేశారు అధ్యక్షుడు గా పరుపల్లి ప్రభాకర్, జనరల్ సెక్రటరీ గా భూపతి శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు,ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.


## రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ కు ప్రజలు గుణపాఠం చెబుతారు

**వై ఎస్ ఆర్ సి పి నాయకుడు కాశీ సతీష్**




బెల్లంపల్లి, మార్చి 20 ప్రజా పాలన ప్రతినిధి : రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జీ కాశీ సతీష్ కుమార్ అన్నారు.,ఆదివారం నాడు స్థానిక బాబు క్యాంపు ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ అధ్యక్షురాలు షర్మిళ యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజా సమస్యలపై పర్యటన చేస్తుంటే పార్టీ నాయకులపై టీఆర్ఎస్ నాయకులు దాడులు చేయడం అమానుషమన్నారు. ఈ దాడిలో వైఎస్ఆర్ తెలగాణ పార్టీ నాయకులకు తీవ్ర గాయాలయ్యాయని, దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. ప్రజా పక్షాన పోరాడుతున్న వైఎస్ఆర్ తెంలగాణ పార్టీ పై ఓర్వలేకనే టీఆర్ఎస్ నాయకులు దాడులు చేస్తూ, కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, నిరుద్యోగుల, రైతుల కోసం పార్టీ అధ్యక్షులు షర్మిక పోరాటం చేస్తుం దని, దీంతో ప్రజల బలం తోడవుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో కేసీఆర్ ను ప్రజలు గద్దె దించుతారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మహిళ నాయకు రాలు కల్పన, బెల్లంపల్లి మహిళ నాయకురాలు దులాసి కవిత, రాజేశ్వరి, మున్నెస్సా, నాయకులు లోచన కుమార్, కవిరాజ్, సుమంత్, దుర్గరాజ్, చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు



కోరుట్ల, మార్చి 20 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామనికీ చెందిన నల్ల విశ్వనాథం గత కొంతకాలంగా గుండెజబ్బుతో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన విశ్వనాథం వైద్య ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలతో సతమతమవుతున్న వైనాన్ని తెరాస మండల యూత్ నాయకులు కుంటాల వికాస్ నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మరియు యువ నాయకులు డాక్టర్ సంజయ్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి ఆయన ప్రత్యేక చొరవతో సీఎంఆర్ఎఫ్ ద్వారా 1,00,000/-రూపాయల విలువ గల ఎల్ఓసీ ని మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల యూత్ నాయకులు కుంటాల వికాస్ ఆదివారం రోజున నిమ్స్ ఆస్పత్రిలో బాధితుడికి లక్షల రూపాయల ఎల్ఓసీ నీ అందజేశారు. మానవతా దృక్పథంతో స్పందించి మంజూరు చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకి, వైద్య చికిత్సకు అండగా నిలిచిన యువ నాయకులు డాక్టర్ సంజయ్ కుమార్ కి, సహకరించిన ఎమ్మెల్యే పీఏ చరణ్ కి ,యూత్ నాయకుడు కుంటాల వికాస్ కి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## హిందూ ఆచార,సాంప్రదాయాలను గ్రామ ప్రజలకు గుర్తు చేస్తున్న సర్పంచ్ శివ నాగ కుమారి



మధిరమార్చి 27 ప్రజా పాలన ప్రతినిధి : మండలం పరిధిలో ఆదివారం నాడు మాటూరు పేట గ్రామం సర్పంచ్ శివ నాగ కుమారి ఆధ్వర్యంలో నాడు పెళ్లి వేడుకల్లో నవ వదువుకి మంగళసూత్రం బహుకరణ. నేడు సీమంతం వేడుకలో నిండు గర్భిణీకి గాజులు,చీర ప్రధానం. ఇటువంటి బృహత్తర మైన కార్యక్రమానికి కార్యశీలి సర్పంచ్ రావూరి శివనాగకుమారి. వేదిక మాటూరుపేట గ్రామంలాలించే దగ్గర నుండి పాలించే వరకు అన్నీ తానై ఉంటాను అంటున్న సర్పంచ్. ఇటీవల కాలంలో గ్రామంలో జరిగిన ఓ పెళ్లి వేడుకలో నవ వధువుకు మంగళసూత్రం బహూకరించి,నేడు గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో జరిగే సీమంతం వేడుకల్లో గాజులు,చీర ప్రదానం చేసి హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను గుర్తు చేస్తూ, గ్రామంలో సాంప్రదాయబద్ధమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న మాటూరుపేట గ్రామ సర్పంచ్ రావూరి శివనాగకుమారి. హిందూసాంప్రదాయంలో వివాహం అయిన మహిళకు జరిగే వేడుక సీమంతం. అంటే నెలలుగర్భవతినిండిన భార్యకు ఆమె భర్త, కుటుంబ సభ్యులు కలిసి చేసే అతి ప్రధానమైన వేడుక. ఇల్లాలి సౌభాగ్యం,తనకు పుట్టబోయే బిడ్డ ఆయురారోగ్యాలతో వందేళ్లు జీవించాలని సంకల్పంతో చేసే కార్యక్రమమే సీమంతం. ఏశుభకార్యాల్లో లేని విధంగా సీమంతం వేడుకలో భార్య చేతికి గాజులు తొడిగి పండంటి బిడ్డకు జన్మను ఇమ్మని భర్తతో పాటు, శుభకార్యానికి విచ్చేసిన ప్రతి ఒక్క ముత్తైదువు ఆశీర్వదిస్తుంది. ఇటువంటి వేడుకకు మాటూరుపేట అంగన్వాడి సెంటర్ వేదికగా కాగా. కార్యశీలిసర్పంచ్రావూరు శివనాగకుమారి. గ్రామంలో లాలించే దగ్గర నుండి పాలించే వరకు అన్ని తానై ఉంటాను అంటున్న సర్పంచ్. ఇటువంటి సాంప్రదాయబద్ధమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న సర్పంచికి గ్రామంలోని మహిళలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజలు విలువలతో కూడిన విద్యను అభ్యసించండి




మధిరమార్చి 19 ప్రజాపాలన ప్రతినిది : సంస్కారవంతమైన విద్యను అందించేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలి. నిరంతరం చదువుతూ శ్రమిస్తేనే సక్సెస్ సాధించ వచ్చు. భరత్ విద్యాసంస్థల వీడ్కోలు సభలో మధిర టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తూ నిరంతరం శ్రమిస్తూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ పేర్కొన్నారు శనివారం వార్తక సంఘం కళ్యాణ మండపంలో జరిగిన సభలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా విద్యార్థులు తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ క్రమశిక్షణ కలిగి చదువుకునే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి నిరంతరం చదువుతూ ఉంటే మీ జీవితంలో సక్సెస్ అవుతారు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భరత్ విద్యాసంస్థల డైరెక్టర్లు శిలం వెంకట రెడ్డి విద్యా లత, మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయాకార్, యనమల రామలింగారెడ్డి, ఎం ఈ ఓ వై ప్రభాకర్ బుషా కోటేశ్వరరావు,టీవీ రెడ్డి, ఉపాధ్యాయ సంఘం నాయకులు బ్రహ్మారెడ్డి, వార్డ్ కౌన్సిలర్ లు మాధవి అరేగా రజిని, గద్దల మాధురి, జింకల కోటేశ్వరరావు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు చీరల పంపిణీ



మధిర మార్చి 20 ప్రజా ప్రజా పాలనప్రతినిధిమధిర మున్సిపాలిటీ పరిధిలో మధిర సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం నాడు దాతల సహకారంతో పేదలకు చీరల పంపిణీ ఈ కార్యక్రమాన్ని సేవా సమితి అధ్యక్షులు పళ్ళ పోతుల ప్రసాద్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో చేస్తున్నట్లు పేర్కొన్నారు సేవా సమితి ఆధ్వర్యంలో డోకుపర్తి సత్యం బాబు దాత, సహకారంతో "నిరు పేదలకు చీరల పంపిణీఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాద రావు మాట్లాడుతూ సత్యం బాబు మధిర సేవా సమితి ద్వారా అనేక మంది పేదలకు ఆర్థిక సహకారం అందించారుప్రతి ఒక్కరూ పుట్టిన రోజు, పెళ్లి రోజు సందర్భంగా పేదలకుఆర్థికసహకారంఅందించాలని కోరారులిఈ కార్యక్రమంలో కోమటిడి శ్రీనివాసరావు, మిరియాల కాశీ విశ్వేశ్వర రావు, యర్రా లక్ష్మణ్, మండల ఆర్యవైశ్య అధ్యక్షులు దాచేపల్లి ముత్యాలు , దొడ్డా శ్రీనివాసరావు, వేముల తిరుపతి రావు వూటుకూరి రవికుమార్, కోల్లా రామకృష్ణ, యార్లగడ్డ నరసింహారావు, రమేష్, మహంకాళి శ్రీనివాసరావు, షేక్ అబ్దుల్ ఖాదర్ ఆర్టీసీ,ఇరుకుళ్ల సురేష్ పాల్గొన్నారు.


## క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత



రాయికల్, మార్చి 20(ప్రజా పాలన ప్రతినిధి): రాయికల్ మండలం లోని తాట్లవాయి గ్రామంలో శ్రీరామ స్పోర్ట్స్ క్లబ్ వారిచే నిర్వహించబడిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపులో భారతీయ జనతా పార్టీ నాయకుడు న్యాయవాది చిలకమర్రి మదన్మోహన్ రాయికల్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు లౌడియా సంధ్యారాణి సురేంద్ర నాయక్ తో కలిసి క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమంలో తాట్ల వాయి గ్రామ సర్పంచ్ సాగరిక శ్రీనివాస్ టోర్నమెంట్ నిర్వాహకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.




# ఊర మాస్ దసరాకు సైరన్ మోగించిన నాని




నేచురల్ స్టార్ నాని గత కొంత కాలంగా ఫ్యామిలీ ఆడియన్స్ ని ఆకట్టుకుంటున్నారు. అయితే ఈ సారి తన పంథాని మార్చారు. ఊరమాస్ అవతారం ఎత్తారు. పుష్పలో బన్నీ పుష్పరాజ్‌గా రగ్డ్ క్యారెక్టర్‌ని ఎలాగైతే సరికొత్త మేకోవర్ తో రక్తి కట్టించారో అదే పంథాని ఫాలో అవుతూ నేచురల్ స్టార్ నాని తన కొత్త చిత్రం దసరా కోసం ఊర మాస్ అవతారంలోకి వచ్చేశారు. కోల్ మైన్స్ నేపథ్యంలో సాగే యాక్షన్ లవ్ డ్రామాగా ఈ మూవీని దర్శకుడు తెరకెక్కిస్తున్నారు.శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రం ద్వారా శ్రీకాంత్ ఓదెల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీ తెలంగాణ కరీంనగర్ జిల్లా గోదావరిఖని సింగరేణి బొగ్గుగని నేపథ్యంలో పక్కా మాసీవ్ అంశాలతో సాగబోతోంది. శ్యామ్ సింగరాయ్ తో సాలీడ్ హిట్ ని సొంతం చేసుకున్న హీరో నాని ఈ మూవీతో పాన్ ఇండియా స్థాయిలో ఆకట్టుకోవాలని ప్రయత్నించారు కానీ ఆ ప్రయత్నాలు కొంత వరకే సఫలం అయ్యాయి.అయితే తాజా చిత్రం దసరాతో పాన్ ఇండియా స్థాయి మార్కెట్ ని టార్గెట్ చేశారు నాని. ఊర మాస్ అంశాల నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లోనూ ఏక కాలంలో రిలీజ్ చేయబోతున్నారు. ఈ మూవీని ఇటీవలే లాంఛనంగా ప్రారంభించిన చిత్ర బృందం తాజాగా రెగ్యులర్ షూటింగ్ ని ప్రారంభించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆదివారం స్పార్క్ ఆఫ్ దసరా పేరుతో ఓ వీడియోని విడుదల చేసింది. శనివారం సాయంత్రమే ఆదివారం సర్ ప్రైజ్ ఇవ్వబోతున్నామంటూ ప్రకటించిన మేకర్స్ టెక్నికల్ కారణాల వల్ల అర గంట ఆలస్యంగా ఈ వీడియోని మేకర్స్ రిలీజ్ చేశారు. మండుతున్న ఓపెన్ క్వారీలో టిప్పర్ లలో బొగ్గు లోడ్ చేస్తున్న విజువల్స్ తో వీడియో మొదలైంది. బ్లాక్ కలర్ గళ్ల లుంగీ.. రెడ్ షర్ట్ ధరించి చేతిలో బీడీ పట్టుకుని మండుతున్న బొగ్గుతో బీడీని అంటించుకుని.. ముందు రెండు 90 ఎం.ఎల్ బాటిల్స్ తో ఊర మాస్ అవతార్ లో నాని కనిపిస్తున్న తీరు ఆకట్టుకుంటోంది.సినిమాపై అంచనాల్ని పెంచేస్తోంది. ఈ మూవీతో ఊర మాస్ దసరాకు నాని సైరన్ మోగించాడని ఈ వీడియో చూసిన వారంతా అంటున్నారు. పక్కా తెలంగాణ స్లాంగ్ లో నాని సంభాషణలు సాగనున్న ఈమూవీ నాని నుంచి మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ ని కోరుకుంటున్న ప్రేక్షకులకు విజువల్ ఫీస్టేనని చెబుతున్నారు. ఇందులో నాని పాత్ర పేరు ధరణి. తనికి బొగ్గు గనికి వున్న సంబంధం ఏంటీ? .. ఈ వీడిమోలో అతని వెంట దెబ్బలు తగిలిన గాయాలతో వస్తున్న జనానికి మధ్య వున్న అనుబంధం ఏంటీ? అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# బాలీవుడ్ నుంచి బడా ఆఫర్.. లక్కంటే కృతి శెట్టిదే!?



కృతి శెట్టి.. ఏడాదిన్నర క్రితం ఈమె గురించి ఎవరికీ తెలీదు. కానీ టాలీవుడ్లో ఇప్పుడీమె స్టార్ హీరోయిన్గా చక్రం తిప్పుతోంది. అలాగే టాప్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్గా మారిపోయిన కృతి శెట్టి.. ఉప్పెన సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి వచ్చిన సంగతి తెలిసిందే. మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ఈ మూవీ గత ఏడాది విడుదలై బ్లాక్ బస్టర్ హిట్గా నిలిచింది.మొదటి ప్రయత్నంలోనే ఓవర్ నైట్ స్టార్ అయిన కృతి శెట్టి.. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్ బంగార్రాజు చిత్రాలు చేసింది. ఈ రెండు సినిమాలు సైతం మంచి విజయం సాధించడంతో కృతి లక్కీ హీరోయిన్గా గుర్తింపు పొందింది. ఈ నేపథ్యంలోనే ఆమెకు వరుస ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయి. అయితే తన పాత్రకు ప్రాధన్యత ఉంటేనే.. కొత్త ప్రాజెక్ట్లపై కృతి సైన్ చేస్తోంది.ప్రస్తుతం ఈ అందాల భామ రామ్ పోతినేని సరసన ది వారియార్ సుదీర్ బాబుకు జోడీగా ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి నితిన్తో మాచర్ల నియోజవర్గం చిత్రాలు చేస్తోంది. ఎన్టీఆర్ ప్రభాస్ రామ్ చరణ్ల రాబోయే చిత్రాల్లోనూ ఈమె నటించబోతోందని వార్తలు వస్తున్నాయి. అలాగే ప్రముఖ స్టార్ హీరో సూర్య మూవీతో త్వరలోనే కృతి శెట్టి కోలీవుడ్లోకి అడుగు పెట్టబోతోందని కూడా ప్రచారం జరుగుతోంది. వీటిపై అధికారిక ప్రకటనలు వెలువడాల్సి ఉంది.ఇదిలా ఉంటే.. తాజాగా మరో ఇంట్రస్టింగ్ న్యూస్ నెట్టింట వైరల్గా మారింది. అదేంటంటే.. కృతి శెట్టికి బాలీవుడ్ నుంచి బడా ఆఫర్ వచ్చిందట. తెలుగులో హిట్టైన అర్జున్ రెడ్డి సినిమాను హిందీలో కబీర్ సింగ్ పేరుతో రీమేక్ చేసి సూపర్ హిట్ అందుకున్న యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో షాహిద్ కపూర్.. త్వరలోనే జెర్సీతో ప్రేక్షకులను పలకరించబోతున్నాడు. అయితే జెర్సీ అనంతరం షాహిద్ కపూర్ చేయబోయే మూవీలో కృతి శెట్టి హీరోయిన్గా ఎంపిక అయిందని ఓ టాక్ బయటకు వచ్చింది. ఇప్పటికే సంప్రదింపులు కూడా పూర్తి అయ్యాయని.. ఈ ఏడాది ద్వితీయార్ధంలో ఈ మూవీ పట్టాలెక్కనుందని నెట్టింట ప్రచారం జరుగుతోంది. మరి ఈ ప్రచారంలో ఎంత వరకు నిజముందో తెలియాలంటే అఫీషియల్ అనౌన్స్మెంట్ రావాల్సిందే.

# తమన్ ఈసారి కూడా జై బాలయ్య అనేస్తున్నాడు



టాలీవుడ్ లో ఇప్పుడు ఏ హీరోని కదిలించినా వినిపిస్తున్న ఒకే ఒక్క పేరు తమన్. అంతగా ఆయన ప్రతీ సినిమాకు బ్లాక్ బస్టర్ మ్యూజిక్ ని అందిస్తూ సినిమా విజయానికి తన వంతు బాధ్యతని నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికే వరుస క్రేజీ ప్రాజెక్ట్ లతో బిజీగా వున్న తమన్ మరో సారి నందమూరి బాలకృష్ణ చిత్రానికి సంగీతం అందించనున్న విషయం తెలిసిందే. గత ఏడాది అఖండతో అఖండమైన విజయాన్ని సొంతం చేసుకున్నారు నందమూరి బాలకృష్ణ. అ జోష్ తో ఈ ఏడాది మరో కొత్త చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు.ఈ చిత్రానికి గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్నారు. మాస్ మాహారాజా రవితేజ నటించిన క్రాక్ బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో మళ్లీ ట్రాక్ లోకి వచ్చిన గోపీచంద్ మలినేని రెట్టించిన ఉత్సాహంతో హీరో బాలకృష్ణతో మరో మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ ని తెరకెక్కిస్తున్నారు. ఎన్‌బికే 107 వర్కింగ్ టైటిల్ తో రూపొందుతున్న ఈ చిత్రాన్నిబ్లాక్ బస్టర్ చిత్రాల నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తోంది.ఇటీవలే ఈ చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. వేటపాలెంలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా రాయల సీమ తెలంగాణ నేపథ్యంలో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల తొలి షెడ్యూల్ ని తెలంగాణ లోని కరీంనగర్ సమీపంలో వున్న సిరిసిల్లలో పూర్తి చేశారు. మలయాళ నటుడు లాల్ కీలక పాత్రలో నటిస్తుండగా కన్నడ హీరో దునియా విజయ్ ఇందులో పవర్ ఫుల్ విలన్ గా కనిపించబోతున్నారు. బాలయ్యకు జోడీగా ఇందులో క్రేజీ హీరోయిన్ శృతిహాసన్ నటిస్తోంది.వరలక్ష్మీ శరత్ కుమార్ కూడా కీలక పాత్రలో నటిస్తున్న ఈ మూవీ ప్రస్తుతం చిత్రీకరణ దశలో వుంది. ఇందులో బాలయ్య పవర్ ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు. ఇటీవల ఆయన ఫస్ట్ లుక్ ని చిత్ర బృందం విడుదల చేసింది. సాల్ట్ అండ్ పెప్పర్ లుక్ లో బ్లాక్ షర్ట్.. ఖాకీ కలర్ లుంగీ ధరించి నుదుటిపై బొట్టు.. కళ్లకు బ్లాక్ గాగుల్స్ తో గెటప్ అదిరిపోయింది. ఇదిలా వుంటే ఈ మూవీకి తమన్ దరువేయడం మొదలుపెట్టాడు. అఖండ చిత్రానికి తన నేపథ్య సంగీతంతో ఓ రేంజ్ లో ఎలివేషన్ ఇచ్చిన తమన్ ఎన్‌బికే 107 కి కూడా అదే మ్యాజిక్ ని రిపీట్ చేస్తాడని ఫ్యాన్స్ ఖుషీగా వున్నారు. శనివారం తిరుపతి వెళ్లిన చిత్ర బృందం అక్కడే మ్యూజిక్ సిట్టింగ్స్ ప్రారంభించిందని తమన్ తెలిపాడు. సంప్రదాయ దుస్తుల్లో దర్శకుడు గోపీచంద్ మలినేని గేయ రచయిత రామజోగయ్య శాస్త్రి సింగర్ శ్రీకృష్ణలతో కలిసి వున్న ఫొటోని సోసల్ మీడియా ట్విట్టర్ లో షేర్ చేసిన తమన్ ఎన్‌బికే 107 మ్యూజికల్ జర్నీ మొదలైందని మా బావ గోపీచంద్ మలినేని ఈ సారి నందమూరి బాలకృష్ణగారితో అదరగొట్టాడు అని పోస్ట్ చేశాడు.

# అక్క కోసం అల్లుళ్లకు మాటిచ్చిన పవర్ స్టార్



మెగా హీరో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కు మేనల్లుళ్లు సాయి ధరమ్ తేజ్ పంజా వైష్ణవ్ తేజ్ అంటే చాలా ఇష్టం. ఎంత ఇష్టం అంటే వాళ్లని స్టార్ హీరోలుగా నిలబెట్టేంత. ఆ ఇష్టం వల్లే అక్కకు ఇచ్చిన మాట కోసం సాయి ధరమ్ తేజ్ ని రేయ్ సినిమాతో పరిచయం చేయమని స్వయంగా పవన్ కల్యాణ్ దర్శకుడు వై.వి.ఎస్ చౌదరికి ఆఫర్ ఇచ్చారు. అయితే ఇది అనేక కారణాలు ఫైనాన్స్ ఇబ్బందుల వల్ల ఆలస్యం అవుతూ వచ్చి చివరికి విడుదలైంది. కానీ సాయి ధరమ్ తేజ్ కు ఎలాంటి పేరుని తీసుకురాలేకపోయింది.కానీ ఆ తరువాత చేసిన పిల్లా నువ్వు లేని జీవితంతో సాయి ధరమ్ తేజ్ సూపర్ హిట్ ని సొంతం చేసుకోవడంతో పాటు హీరోగా కూడా మంచి మార్కులు దక్కించుకున్నాడు. ఆ తరువాత హీరోగా వరుస చిత్రాల్లో నటిస్తూ వస్తున్నాడు. అయితే ఇటీవల రిపబ్లిక్ తరువాత మళ్లీ వెనకబడ్డాడు. యాక్సిడెంట్ కారణంగా గత కొన్ని రోజులుగా విశ్రాంతి తీసుకుంటున్న సాయిధరమ్ తేజ్ త్వరలో మళ్లీ కెమెరా ముందుకు రాబోతున్నారు. ఈ నేపథ్యంలో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కు సంబంధించిన ఓ వార్త ఇప్పుడు నెట్టింట చర్చనీయాంశంగా మారింది. అక్కకు ఇచ్చిన మాట కోసం ఇద్దరు అల్లుళ్ల తో కలిసి చెరో సినిమా చేస్తానని పవన్ మాటిచ్చారట. ఈ మాట ప్రకారమే సాయి ధరమ్ తేజ్ తో కలిసి ఓ సినిమా చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. తమిళ సూపర్ హిట్ ఫిల్మ్ వినోదాయ సితమ్ ని తెలుగులో పవన్ కల్యాణ్ రీమేక్ చేయబోతున్నారంటూ వార్తలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. తమిళంలో సముద్రఖని నటించి ఈ మూవీని తెరకెక్కించారు.తెలుగు రీమేక్ ని ఆయనే స్వయంగా డైరెక్ట్ చేయబోతున్నారట. పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స త్రివిక్రమ్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ భారీ చిత్రాన్ని నిర్మించబోతున్నాయని భీమ్లానాయక్ తరహాలోనే త్రివిక్రమ్ ఈ చిత్రానికి కూడా మాటలు స్క్రీన్ ప్లే అందించబోతున్నారని చెబుతున్నారు. ఈ రీమేక్ మూవీని ఏప్రిల్ లో లాంఛనంగా ప్రారంభించబోతున్నట్టుగా తెలుస్తోంది. ఇక మరో అల్లుడు పంజా వైష్ణవ్ తేజ్ తోనూ పవన్ కలిసి ఓ మూవీ చేసే అవకాశం వుందని అంటున్నారు. సుధీర్ వర్మ డైరెక్ట్ చేస్తారని సితార ఎంటర్ టైన్ మెంట్స్ ఈ మూవీని నిర్మిస్తుందని ఇన్ సైడ్ టాక్. సాయి ధరమ్ తేజ్ తో తమిళ రీమేక్ ని పట్టాలెక్కించడానికి రెడీ అవుతున్న పవన్ కల్యాణ్ మరి పంజా వైష్ణవ్ తేజ్ తో మరో రీమేక్ ని ఎంచుకుంటారా? లేక స్ట్రెయిట్ స్టోరీతో వెళతారా అన్నది వేచి చూడాల్సిందే.

# బీస్ట్” రెండో సాంగ్ కి కూడా రికార్డు రెస్పాన్స్.!




ఇళయ థలపతి జోసెఫ్ హీరోగా పూజా హెగ్డే హీరోయిన్ గా నటించిన లేటెస్ట్ అవైటెడ్ సినిమా “బీస్ట్” కోసం అందరికీ తెలిసిందే. భారీ యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ చిత్రాన్ని దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ చాలా త్వరగానే ఫినిష్ చేసేసారు. మరి విజయ్ అంటేనే భారీ రికార్డుల మోత ఉంటుంది.అలానే ఈ సినిమా ఫస్ట్ సింగిల్ సెన్సేషనల్ రెస్పాన్స్ తో భారీ హిట్ కాగా ఇండియా లోనే టాప్ మోస్ట్ లైక్స్ సాధించిన వీడియోగా భారీ రికార్డు నమోదు చేసింది. మరి ఇప్పుడు నిన్న ఈ సినిమా నుంచి రెండో సాంగ్ ని రిలీజ్ చెయ్యగా దీనికి కూడా రికార్డు రెస్పాన్స్ వస్తుంది. 10 గంటల్లోనే 10 మిలియన్ వ్యూస్ క్రాస్ చేయడమే కాకుండా 10 లక్షల లైక్స్ ని కూడా కొల్లగొట్టి చార్ట్ బస్టర్ రెస్పాన్స్ తో దూసుకెళుతోంది. ఇక ఈ సినిమాకి అనిరుద్ సంగీతం కంపోజ్ చెయ్యగా ఈ రెండు పాటలకి కూడా జానీ మాస్టర్ నే కొరియోగ్రాఫ్ చేశారు. అలాగే సన్ పిక్చర్స్ వారు నిర్మాణం వహించారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB | INVESTORS AMONGST MEMBERS SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part ‘A’), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989